Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

J.H.Kumar
HANUMAN Digitals
97043 78777,96421 56560
hanumandigitalsvizag@gmail.com
#48-7-46, First Floor, Flower Market,
Srinagar, Ramatalkies Down, VSP - 16
One Stop Solution for your Printing needs....

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 147 విశాఖపట్నం, 20 మార్చి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రభుత్వ ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనలకు అనుమతి లేదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడలపై రాతలకు అనుమతి లేదని తేల్చిచెప్పారు.

ఎన్నికల సంసిద్ధత, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లిఖార్జున, జీవీఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసి అడిషనల్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, డిఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్.ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన (మిగతా 2లో)

## గాజువాకలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అమర్నాథ్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక నియోజకవర్గం అభివృద్ధికి గుడివాడ తిప్పల కుటుంబాలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గాజువాక నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 64వ వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీను అధ్యక్షతన వెంకన్నపాలెం రామాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యకర్తలు సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గాజువాక సర్వతోముఖాభివృద్ధికి తిప్పల నాగిరెడ్డి విశేష కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించారని చెప్పారు. 1978లో గుడివాడ అప్పన్నకు, 1989లో గుడివాడ గురునాథరావుకు, 2019లో తిప్పల నాగిరెడ్డికి ఇక్కడ ప్రజలు పట్టం కట్టారని, 2024 (మిగతా 2లో)

## ఎన్డీఏ కూటమికి మందకృష్ణ మద్దతు



**ఒంగోలు:** రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో మాదిగలకు సంక్షేమం లేకుండా చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి తగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మాదిగల సంక్షేమం పట్ల సీఎంకు చిత్తశుద్ధి లేదని, ఇటీవల ప్రకటించిన పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల్లో కూడా మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు.

"జగన్ ప్రభుత్వంలో దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దయ్యాయి. గతంలో ఉన్న విదేశీ విద్య పథకానికి అంబేడ్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టడమేంటి? గత ప్రభుత్వం మాదిగ కులానికి ప్రాధాన్యమిచ్చింది. నరేంద్ర మోదీ కూడా మమ్మల్ని (మిగతా 2లో)

## 2026లో బుల్లెట్ రైలు పరుగులు.. త్వరలోనే 'మేడిన్ ఇండియా' చిప్

దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే విషయంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చారు. 2026 నాటికి ఈ రైలు పట్టాలపై పరుగులు పెడుతుందన్నారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన పలు కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై మాట్లాడారు.

"బుల్లెట్ రైలు కోసం 500కి.మీల ప్రాజెక్టును నిర్మించేందుకు వివిధ దేశాలకు దాదాపు 20 సంవత్సరాలు పట్టింది. కానీ, భారత్ 8-10 సంవత్సరాల్లోనే దాన్ని పూర్తిచేయనుంది. అది కూడా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో. 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కనుంది. మొదట గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీనిని నడపనున్నాం. 2028 నాటికి ముంబయి-అహ్మదాబాద్ పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది" అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్న అహ్మదాబాద్-ముంబయి మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే కేవలం 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబయి చేరుకోవచ్చు.

ఈ ఏడాది డిసెంబరు నాటికి తొలి మేడిన్ ఇండియా చిప్ తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. "వికసిత్ భారత్‌కు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం చాలా కీలకమైనది.



రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్ల ఉత్పత్తిలో టాప్-5 దేశాల్లో భారత్ నిలుస్తుందని మేం విశ్వాసంగా ఉన్నాం. అమెరికా చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీతో ఒప్పందం జరిగింది. ఈ ఏడాది డిసెంబరు నాటికి మన (మిగతా 2లో)

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్ విచారించిన సుప్రీంకోర్టు

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణం కేసులో అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటోన్న తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు పిటీషన్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. వాదోపవాదాలను ఆలకించింది.

స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబుకు ఇదివరకే ఊరట లభించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. 53 రోజుల పాటు విచారణను ఎదుర్కొన్న చంద్రబాబు అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్‌పై రాజమండ్రి కేంద్ర కారాగారం నుంచి విడుదల అయ్యారు. అనంతరం ఆయనకు రెగ్యులర్ బెయిల్ లభించింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.

హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. దీన్ని రద్దు చేయాలంటూ గత ఏడాది పిటీషన్లను దాఖలు చేసింది. ఆయా పిటీషన్లపై విచారణను వాయిదా వేస్తూ వస్తోంది సుప్రీంకోర్టు. ఈ ఉదయం మరోసారి విచారణ చేపట్టింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం వాదోపవాదాలను ఆలకించింది.



ఏపీ ప్రభుత్వం తరఫున ముకుల్ రోహత్గీ, చంద్రబాబు తరఫున హరీష్ సాల్వే తమ వాదనలను వినిపించారు. ఈ ఎన్నికల అనంతరం తామే అధికారంలోకి వస్తామని, ఈ కేసుతో ప్రమేయం ఉన్న అధికారులందరిపైనా కఠిన చర్యలను తీసుకుంటామంటూ తెలుగుదేశం పార్టీ బెదిరింపులకు గురి చేస్తోందని ముకుల్ రోహత్గీ పేర్కొన్నారు. బెయిల్ రద్దు చేయాలంటూ విజ్ఞప్తి చేశారు.

స్కిల్ డెపలప్మెంట్ కుంభకోణం కేసు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదంటూ హరీష్ సాల్వే వాదించారు. నిరాధారమైన ఆరోపణలను చంద్రబాబుపై మోపారని వివరించారు. వాటన్నింటినీ పరిశీలించిన తరువాతే ఏపీ హైకోర్టుకు ఆయనకు బెయిల్ మంజూరు (మిగతా 2లో)

## పార్వతీపురంలో బంగారం దొంగల అరెస్ట్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా తేదీ 26 ఫిబ్రవరి న వేకువ జాము సుమారు 05 గంటల సమయం లో గరుగుబిల్లి మండలం సంతోషపురం పంచాయతీ లో గల ఖడ్గ వలస జంక్షన్ కు సుమారు 500 మీటర్లు దూరం లో ఉన్న ఒంటరి గృహం లో నివసిస్తున్న కిమిడి శ్రీరామమూర్తి ఇంటిలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు ప్రవేశించి శ్రీరామమూర్తి ని మరియు అతని భార్య అయిన భాగ్య రత్నం ను దుండగులు కాళ్ళు చేతులు కట్టి మూతికి ప్లాస్టర్ వేసి బీరువా తాళాలు తెరచి సుమారు 87.5 తులాల బంగారాన్ని దుండగులు దోచుకు పోవటం జరిగినది .కిమిడి శ్రీరామమూర్తి ఫిర్యాదు మేరకు గరుగుబిల్లీ పోలీసు వారు క్రైమ్ నంబరు 35/24 u /s 392, 452, IPC గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.




పార్వతీపురం మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తు కొరకు 4 ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డాయి. ఈ దొంగతనం కేసులో గరుగుబిల్లి కి చెందిన ఒక వ్యక్తి , తూర్పు గోదావరి కి చెందిన ఒక వ్యక్తి, బొబ్బిలి కి చెందిన ఒక వ్యక్తి ఈ నేరానికి పథకం రచించి పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులను తెప్పించి ఆ ఇంటిలో దొంగతనం చేసినట్టు ప్రాథమిక నిర్ధారణకు రాగా దానిలో భాగంగా ముద్దాయి ఆచూకీ ని కనిపెట్టి ఇందులో ప్రధాన ముద్దాయి అయిన శంకరాపు.నారాయణ S/o గుంప స్వామి, 39 సం.., అప్పయ్య పేట గ్రామం, బొబ్బిలి మండలం, విజయ నగరం జిల్లాను (మిగతా 2లో)

## ముఖ్యమంత్రిని కలిసిన జీలకర్ర నాగేంద్ర



**తాడేపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విశాఖపట్నం విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జీలకర్ర నాగేంద్ర తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పార్టీ అభ్యర్థుల విజయానికి విద్యార్థి విభాగం కష్టపడి పనిచెయ్యాలని ఆదేశించారు. ఇటీవల తనని వరుసగా మూడోసారి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జీలకర్ర నాగేంద్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యార్లగడ్డకు వీసీ అభినందన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగం గౌరవ ఆచార్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌కి ఇంటలెక్చువల్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారం లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రిఫాసిమెంటో ఇంటర్నేషనల్ సంస్థ బోర్డ్ ఆఫ్ ఎడిటర్స్ ఈ పురస్కారాన్ని ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌కి అందజేసారు. ఈ సందర్భంగా మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌ని అభినందించారు. ఏయూ ఆచార్యులు సాధించే పురస్కారాలు, అవార్డులు వర్సిటీకి ప్రతిష్టను అందిస్తాయన్నారు.


జగద్గురు శంకరాచార్య వేద పాఠశాల

చినముషిడివాడ



వేదపాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

విశాఖ శ్రీ శారదాపీఠంలో గల వేదపాఠశాలలో ఉచిత ప్రవేశానికి ఆసక్తి గల బ్రాహ్మణ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడుచున్నవి.
వేదం పూర్తి చేసిన విద్యార్థులకు: రూ. 50,000,
స్మార్తం పూర్తి చేసిన విద్యార్థులకు: రూ. 25,000
పారితోషికం ఇవ్వబడును.



చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 530051,
ఫోన్ నెం. 0891-2763332, 94403 93333

# అధిక వడ్డీల ఆశజూపి..


లక్ష్మీనారాయణ, జ్యోతి దంపతులు

ఉప్పల్: తమ సంస్థలో పెట్టుబడులు పెడితే.. అధిక వడ్డీతో పాటు తక్కువ సమయంలోనే భారీగా ఆర్జించవచ్చని మాయమాటలతో నమ్మించిన దంపతులు బోర్డు తిప్పేసిన ఘటన హైదరాబాద్ ఉప్పల్‌లో చోటుచేసుకుంది. రూ.కోట్లలో డబ్బు సమకూర్చుకొని ఉడాయించడంతో బాధితులు సోమవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. ఉప్పల్ నల్లచెరువు సమీపంలోని విమల నివాస్‌లో ఏడాది కాలంగా స్థిరాస్తి సంస్థగా చెబుతూ 'జేవీ బిల్డర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' పేరుతో వేలూరి లక్ష్మీనారాయణ (ఎండీ), వేలూరి జ్యోతి (సీఎండీ) దంపతులు ఓ సంస్థను నడిపిస్తున్నారు. ఈ సంస్థను గతంలో బోడుప్పల్, మేడిపల్లిల్లో నడిపించి అక్కడి నుంచి ఉప్పల్‌కు మార్చారు. రకరకాల అకర్షణీయమైన స్కీములతో పెట్టుబడుల రూపంలో భారీగా డబ్బులు వసూలు చేశారు. రూ.10 లక్షలు పెడితే ప్రతి 15 రోజులకు రూ.20 వేల వడ్డీతో పాటు అసలు రూ.లక్ష చొప్పున ఇస్తామని వినియోగదారులను నమ్మించారు. పెట్టుబడి పెట్టినవారికి మరింత నమ్మకం కలిగించేందుకు కొందరి పేరిట వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా రిజిస్ట్రేషన్ చేశారు.

వీటితో పాటు కొత్త సభ్యులను చేర్పిస్తే పెద్ద మొత్తంలోనే కమీషన్లు ఇస్తామని నమ్మబలికారు. ఈ క్రమంలో వేల మంది ఆకర్షితులై డబ్బులు చెల్లించారు. ఉప్పల్ ప్రాంతానికి చెందిన ఓ బాధితుడు ఏకంగా రూ.18 లక్షలు పెట్టారు. ఏజెంట్‌గా కూడా చేరారు. ఈవిధంగా 500 మందికి పైగా ఏజెంట్లు తయారై.. వేల మందిని స్కీముల్లో చేర్పించారు. కొంతకాలం.. చెప్పిన విధంగా చెల్లింపులు చేయడంతో మరింత మంది ఆకర్షితులయ్యారు. అయితే గత నెల రోజులుగా ఈ సంస్థ ఎవరికీ డబ్బులు చెల్లించడం లేదు. ఫోన్లు చేసినా నిర్వాహకులైన జ్యోతి, లక్ష్మీనారాయణ స్పందించడం లేదు. అనుమానం వచ్చిన కొందరు ఆ సంస్థ ఆఫీస్‌కు వెళ్లగా తాళం వేసి ఉంది. దీంతో బాధితులు 10 మంది ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము రూ.2.50 కోట్లు మోసపోయినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల సంఖ్య వేలల్లోనూ, మోసపోయిన సొమ్ము రూ.కోట్లలోనూ ఉంటుందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జీవి రెడ్డిని కలిసిన నాగ వంశ కార్పొరేషన్ చైర్పర్సన్ బొడ్డు అప్పలనాయుడు

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన జి.రవిరెడ్డి ని ఎండాడ లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో పలువురు కలిసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ అప్పలనాయుడు, సాంస్కృతిక విభాగం రీజనరల్ కో-ఆర్డినేటర్ వంకాయలు మారుతి ప్రసాద్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సకలాభక్తుల ప్రసాద్, 7వ వార్డు సెక్రటరీ పి.వి.జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్స్ లో గన్ మెటల్ చోరీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): గోవాడ షుగర్స్ లో మూడు లక్షల విలువ చేసే గన్ మెటల్ చోరీకి గురైంది. కిలో 800 రూపాయలు విలువచేసే 400 కిలోల ఈ గన్ మెటల్ చోరీ చేశారు. వీటివిలువ 3,20,000 ఉంటుందని అంచనా వేస్తున్నారు. గోవాడ సుగర్స్ లో శనివారంతో గానుగాట ముగిసింది. దీంతో శనివారం తో పాటు ఆదివారం సెలవు కావడంతో, సోమవారం యధావిధిగా విధులకు హాజరైన స్టోర్ కీపర్ పి మురళి వచ్చి చూసేసరికి తలుపు తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి, ఎండికి ఫిర్యాదు చేశారు.

| | |
|---|---|
| **పంచాంగం** | బుధవారం 20-03-2024<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం ,శిశిర ఋతువు<br>ఫాల్గుణమాసం |
| తిథి | : శు. దశమి రా. 02.49 |
| నక్షత్రం | : పునర్వసు రా. 10.47 |
| వర్జ్యం | : ఉ. 10.14 ల 11.53 |

# ప్రేమ పేరుతో వంచన



బంగారుపాళ్యం: ప్రేమిస్తున్నా.. పెళ్లి చేసుకుంటా... కాదంటే చంపేస్తా... ఆ తర్వాత తానూ ఆత్మహత్య చేసుకుంటానని ఓ యువకుడు, యువతిని బెదిరించి, వేధించి పెళ్లి చేసుకున్నాడు. ఆపై అర్ధరాత్రి తాళి తెంచి నడిరోడ్డుపై వదిలేసిన ఘటన మండలంలోని పాలేరు పంచాయతీ మోతకుంటలో సోమవారం వెలుగు చూసింది. బాధితురాలి కథనం మేరకు పాలేరు పంచాయతీ శేషాపురం గ్రామానికి చెందిన యమున(21) మోతకుంట గ్రామానికి చెందిన అభిరామ్(22) స్థానిక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదువుకునేవారు. ఆ సమయంలో యమునను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని, నిరాకరిస్తే చంపి, తాను ఆత్మహత్య చేసుకుంటానని అభిరామ్ వెంటపడి బెదిరించేవాడు. భయపడిన ఆ యువతి.. అతడి ప్రేమ అంగీకరించి సన్నిహితంగా మెలిగింది. ఈ నెల ఆరో తేదీన తమిళనాడులోని అరుణాచలం దేవస్థానానికి కారులో తీసుకెళ్లి పెళ్లి చేసుకుని వేకువజామున అతడి ఇంటికి వచ్చారు.

తాము పెళ్లి చేసుకున్నామని, తండ్రి శేఖర్, తల్లి నాగభూషణమ్మ, అన్నలు క్రిష్ణ, అనిల్‌కు చెప్పగా వారు అంగీకరించ లేదు. తమకు ఇష్టం లేదంటూ యమున మెడలోని తాళి తెంచి, చంపుతామని బెదిరించి, ఆమె చేతిలోని చరవాణి, రెండున్నర గ్రాముల బంగారు ఉంగరాన్ని లాక్కుని దాడి చేశారు. అనంతరం వారు ఆమెను ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని శేషాపురం సర్వీసు రోడ్డులో వదిలేశారు. ఆపై ఆమె ఈ నెల ఏడో తేదీన మదనపల్లెలోని స్నేహితురాలు రెడ్డిరాణి వద్దకు చేరుకుని భర్త అభిరామ్‌కు ఫోన్ చేసి న్యాయం చేయాలని కోరగా.. కొద్దికాలం అక్కడే ఉండాలని, త్వరలోనే ఇంటికి తీసుకెళ్తానని నమ్మబలికాడు. అప్పటి నుంచి అతడు రాకపోగా, సోమవారం ఫోన్ చేస్తే కట్ చేశాడు. దీంతో మోసపోయానని గ్రహించి బంగారుపాళ్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై మల్లికార్జున కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# కుండలినీ యోగాతో అల్జీమర్స్‌కు చెక్

యోగాతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు. ఇది కేవలం శారీరకదృఢత్వానికి మాత్రమే కాదు, మేధాశక్తి, ఆత్మశక్తి పెంపులో కూడా సహాయపడుతుంది. యోగా ప్రయోజనాలపై ఒక ఆసక్తికరమైన అధ్యయనం తాజాగా వెలుగులోకి వచ్చింది. ముఖ్యంగా కుండలిని యోగాతో మెదడుకు చాలా మంచిదని ఇది వెల్లడించింది. అల్జీమర్స్‌లాంటి భయంకరమైన వ్యాధికి చెక్ చెప్పవచ్చని యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజిల్స్ అధ్యయనం ప్రాథమికంగా కనుగొంది. ఆ వివరాలు..

మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ల మార్పులు, దీర్ఘకాలిక ఆయుర్దాయం, జీన్స్ తదితర కారణాలతో పురుషులతో పోలిస్తే మహిళలకు అల్జీమర్స్ వ్యాధి వచ్చే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువ. అందుకే అల్జీమర్స్ ముప్పున్న 50 అంతకంటే ఎక్కువ వయస్సున్న 79 మహిళలపై కుండలిని యోగా, జ్ఞాపకశక్తికి సంబంధించి అధ్యయనం చేశారు. వీరంతా జ్ఞాపకశక్తి క్షీణత (మునుపటి సంవత్సరం పనితీరుతో పోలిస్తే), గుండెపోటు చరిత్ర, చిన్న వయసులోనే మధుమేహం, రక్తపోటుకు, గుండెలోని రక్తనాళాల సమస్య, అధిక కొలెస్ట్రాల్ కోసం ప్రస్తుత మందులు తీసుకుంటున్నవారే.

12 వారాల పాటు యోగా శిక్షణ, మెమరీ ట్రైనింగ్ రెండు గ్రూపులుగా వీరిపై పరిశోధన సాగింది. వీరిలో 40 మందికి యోగా, 39 మందికి మెమరీ ట్రైనింగ్ ఇచ్చారు. యోగా టీంలో వారానికి 60 నిమిషాలు చొప్పున 12 వారాలు కుండలిని యోగాను నిష్ణాతుడి ద్వారా వ్యక్తిగతంగా శిక్షణ ఇప్పించారు. 39 మందికి మెమరీ శిక్షణ నిచ్చారు. మెమరీ ట్రైనింగ్‌లో కొన్నిపేర్లను, ముఖాలను గుర్తించుకోవడం, తలుపులు తాళం వేయడం లాంటి రోజువారీ కార్యక్రమాలను గుర్తుంచుకొనే పద్ధతులపై శిక్షణనిచ్చారు. తరువాత మరో 24 వారాలు వీరి మెమరీ బేస్‌లైన్ కూడా పరీక్షించారు. అలాగే వారి రక్తంలోని సైటోకిన్‌లనూ విశ్లేషించారు. రోగ నిరోధక వ్యవస్థలోని కీలకమైన, ప్రొటీన్లు , జన్యు వ్యక్తీకరణలో మార్పులను గమనించారు.

అయితే కుండలిని యోగా టీంలో మాత్రమే ఆత్మాశ్రయ జ్ఞాపకశక్తిలో మెరుగుదల ఉందని పరిశోధకులు కనుగొన్నారు. జ్ఞాపకశక్తి శిక్షణతో పోలిస్తే, యోగాద్వారా హిప్పోకాంపస్ వాల్యూమ్‌లో పెరుగుదల గమనించామనీ, ఫంక్షనల్ కనెక్టివిటీ, స్వల్పకాలిక జ్ఞాపకాలను గుర్తుపెట్టుకొని వాటిని మెదడులోని దీర్ఘకాలిక నిల్వకు బదిలీ అనేది బాగా మెరుగుపడిందని గుర్తించారు.

ఇంకా కుండలిని యోగా ద్వారా మెరుగైన జ్ఞాపకశక్తి, యాంటీ ఏజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎఫెక్ట్‌లతో సహా మెదడుకు సంబంధించి అనేక ప్రయోజనాలను గమనించారు. ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో సహాయపడుతుందని తెలిపింది.

"ఒత్తిడిని తగ్గించడానికి, మెదడు ఆరోగ్యం, ఆత్మాశ్రయ జ్ఞాపకశక్తి పనితీరును మెరుగు పర్చేందుకు, ఇన్‌ఫ్లమేషను, న్యూరోప్లాస్టిసిటీని మెరుగుపరచడానికి" యోగా చాలా మంచిదని దీని రచయిత హెలెన్ లావ్రెట్స్కీ చెప్పారు. మెమరీ ట్రైనింగ్‌లో దీర్ఘకాలిక జ్ఞాపకశక్తిలోనూ మెరుగుదల కనిపించిందట.

అయితే కుండలిని యోగాతో అల్జీమర్స్ వ్యాధిని నివారణ, వాయిదా వేయడం లేదా దీర్ఘకాలిక మెరుగుదల కనిపిస్తుందో లేదో నిర్ధారించడానికి మరిన్ని అధ్యయనాలు అవసరమని వ్యాఖ్యానించారు.

కుండలిని యోగ

కుండలిని అనేది మానవ శరీరంలో వెన్నుపాములో ఉంటుంది. దీంట్లో దాగివున్న శక్తిని సుషుమ్నా నాడి ద్వారా పైకి సహస్రారం వరకు తీసుకొనివెళ్లే పద్ధతిని వివరించేది కుండలినీ యోగ అంటారు. కుండలినీ యోగ లో కుండలినిని జాగృతం చేయడానికి ప్రాణాయామ సాధన ఒక ముఖ్యమైన మార్గము. కుండలినీ శక్తి సహస్రారం చేరినప్పుడు యోగసాధకుడు ఒక అనిర్వచనీయమైన ఆనందాన్ని అనుభవిస్తాడని యోగ నిపుణులు, గురువులు చెబుతారు. ఇతర యోగాలా కాకుండా,ఇదొక శక్తివంతమైన అభ్యాసం.

మనలో నిద్రాణమైన శక్తిని మేల్కొల్పడం, దాని పరివర్తన శక్తిని ఉపయోగించడంపై దృష్టి పెడుతుంది. ఇతర రకాల యోగాల మాదిరిగా కాకుండా, కుండలిని యోగా అనేది శరీరంలోని శక్తి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని, కుండలిని శక్తి ప్రవాహాన్ని ప్రేరేపించే నిర్దిష్ట భంగిమలను కుండలిని యోగా భంగిమలు అని పిలుస్తారు శ్వాసమీద, ఉచ్ఛరణ, గానం, శారీరక భంగిమలపై దృష్టి పెడుతుంది.

(మొదటి పేజీ తరువాయిలు)

## ప్రభుత్వ ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనలకు అనుమతి లేదు

ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు హైవేలు, ప్రధాన రహదారులు ప్రక్కన ఇప్పటి వరకు ఉన్న హోర్డింగులను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్నందున నూతన అనుమతులు జారీ చేయరాదని ఆయన సూచించారు.ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించరాదని తేల్చిచెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరచడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం,ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించడం, సి- విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల సకాలంలో పరిష్కరించడం తదితర అంశాలపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ఈ.వి.ఎం ల రాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసి కమిషనర్ సీఎం. సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసి అడిషనల్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డిఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్.ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అమర్నాథ్

ఎన్నికల్లో తనను గెలిపించాలని అమర్నాథ్ అభ్యర్థించారు. తన తండ్రి ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు దిబ్బపాలెం గ్రామాలలో తుఫాన్ షెల్టర్లు నిర్మించారని యారాడలో ఇల్లు కోల్పోయిన వారికి 700 ఇళ్లు కట్టించి ఇచ్చారని చెప్పారు. తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి నాగిరెడ్డి, గురుమూర్తి రెడ్డి, దేవన్ రెడ్డితో కలిసి కుటుంబ సభ్యులుగా పని చేస్తామని అమర్నాథ్ తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వలన పేదవాళ్లకు మేలు కలుగుతుందని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పారిశ్రామిక వాడల అభివృద్ధి జరిగిందని, పలువురికి ఉపాధి అవకాశాలు కూడా లభించాయని మంత్రి తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే విశాఖపట్నం మరింతగా అభివృద్ధి చెందుతుందని అమర్నాథ్ చెప్పారు.

ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ అమర్నాథ్ స్థానికుడు కాబట్టి ఆయనను గెలిపించుకుంటే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే హౌస్ కమిటీ, ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలు, ఏపీఐఐసీ ల్యాండ్ సమస్యలు పరిష్కరింపబడ్డాయని నాగిరెడ్డి తెలియజేశారు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా నిలిగే అమర్నాథ్ ను గెలిపించుకుంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వైసిపి సీనియర్ నాయకుడు దేవన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో అన్ని పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందజేయని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, అమర్నాధుని గెలిపించి సీఎం కి గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ధర్మాల శ్రీను మాట్లాడుతూ మనకి అభ్యర్థులు ముఖ్యం కాదు జగన్ ముఖ్యం. పవన్ కళ్యాణ్ ని ఓడించి వైసిపి అభ్యర్థికి పట్టం కట్టిన మనం మళ్లీ నడుం బిగించి అమర్నాథ్ గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అధి అమర్నాదుకు 64 వార్డ్ నుంచి అత్యధిక మెజార్టీ తెప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా పార్టీ మండల అధ్యక్ష పదవి మత్స్యకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇదిలా ఉండగా డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గా తిప్పల నాగిరెడ్డిని మంత్రి అమర్నాథ్ ఘనంగా సత్కరించారు.

అనంతం మంది అమర్నాథ్ 67వ వార్డు ఇంచార్జ్ పల్లా చిన్న తల్లి ఇంటికి వెళ్లి వివిధ అంశాలపై చర్చించారు. తన విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు అక్కడినుంచి పార్టీ మండల కన్వీనర్ మహమ్మద్ గౌస్ ఇంటికి చేరుకున్న మంత్రి అమర్నాథ్ ను ముస్లిం పెద్దలు సంప్రదాయ రీతిలో పూజలు జరిపి ఆయనకు విజయం చేకూరాలని ఆశీర్వదించారు. ఆ తర్వాత 76 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ దొడ్డి రమణ ఇంటికి వెళ్లి అక్కడ పార్టీ కార్యకర్తలతో మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలని కార్యకర్తలు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలు, సామాజిక వర్గాలపై తనకు అవగాహన ఉందని, రమణ ప్రజా నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని ఆయనకు తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అమర్నాథ్ స్పష్టం చేశారు. 69వ వార్డు పార్టీ ఇన్చార్జి,, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సన్యాసిరావు ఇంటికి మంత్రి అమర్నాథ్ వెళ్లారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఏ సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 68వ వార్డు వైసిపి రీఛార్జ్ గుడివాడ లతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమికి మందకృష్ణ మద్దతు

గుర్తించారు. అందుకే ఈ ఎన్నికల్లో తెదేపా-జనసేన-భాజపా కూటమికి మద్దతు ఇస్తాం. త్వరలో కూటమి అగ్ర నేతలను కలిసి మాట్లాడతా"అని మందకృష్ణ తెలిపారు.

## 2026లో బుల్లెట్ రైలు పరుగులు.. త్వరలోనే 'మేడిన్ ఇండియా' చిప్

దేశంలోని ఈ ప్లాంట్ నుంచి తొలి మేడిన్ ఇండియా చిప్ రానుంది. గుజరాత్‌లోని ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్లాంట్ 2026 డిసెంబరు నాటికి చిప్‌లను ఉత్పత్తి చేయనుంది" అని వైష్ణవ్ వెల్లడించారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటీషన్ విచారించిన సుప్రీంకోర్టు

చేసిందని గుర్తు చేశారు.

అధికారులను చంద్రబాబు బెదిరింపులకు దిగుతున్నారనడంలో అర్థం లేదని హరీష్ సాల్వే అభ్యంతరం వ్యక్తం చేశారు. వారిద్దరి వాదనలను విన్న అనంతరం విచారణను మరోసారి వాయిదా వేసింది సుప్రీంకోర్టు ధర్మాసనం. నాలుగు వారాల పాటు అంటే ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## పార్వతీపురంలో బంగారం దొంగల అరెస్ట్

బొబ్బిలి ఆర్టీసి కాంప్లెక్స్ దరి రాజా కళాశాల మైదానంలో నిన్న అనగా 18మార్చి సాయంత్రం 05:15 సమయంలో పోలీసు బృందాలు పట్టుకోవటం జరిగింది. అతని వద్ద నుండి దొంగలించబడిన బంగారంలో భాగం అయిన 18.87 తులాల (220.700 గ్రాముల ) స్వాధీన పరుచుకుని ఇతను ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ దొంగతనం లో పాల్గొన్న బెంగాల్ కు చెందిన ముగ్గురు వ్యక్తులను, గరుగుబిల్లి కి చెందిన ఒకరిని, తూర్పు గోదావరికి చెందిన ఒకరిని పట్టుకోవటానికి ఈ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈ కేసు లో దర్యాప్తు బృందాలుగా పాల్గొన్న పాలకొండ డి ఎస్ పి జి.వి.క్రిష్ణా రావు , పార్వతీ పురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కె.రవి కుమార్ , చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ -, బి.మంగరాజు , సి సి ఎస్ సి ఐ యమ్ అప్పారావు , ట్రైనింగ్, డి ఎస్ పి మహమ్మద్ అజీజ్ , గరుగుబిల్లి ఎస్ ఐ వై.అమ్మన రావు , పార్వతీపురం టౌన్ ఎస్ ఐ రవీంద్ర రాజు , సి సి ఎస్ ఎస్ ఐ కళాధర్ , బలిజిపేట ఎస్ ఐ పాపారావు , జియ్యమ్మవలస ఎస్ ఐ అనీష్, పార్వతీపురం టౌన్ హెడ్ కానిస్టేబుల్ , రాజశేఖర్ , సి సి ఎస్ కానిస్టేబుల్ ఉదయ్, గరుగుబిల్లి కానిస్టేబుల్ అచ్యుత్, ఐ టి సి ఓ ఆర్ ఈ కానిస్టేబుల్ అనిల్ ను సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్ ఐ పి ఎస్ అభినందించి అందరికీ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించడం జరిగినది.

# తల దగ్గర దీపం ?

దీపం అనేది సకలశుభాలను సూచిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే ప్రతి శుభాకార్యాన్ని కూడా జ్యోతిని వెలిగించి ఆరంభిస్తూ వుంటారు. అంతటి విశిష్టమైన దీపాన్ని చనిపోయిన వారి తల దగ్గర వుంచడమనేది మన ఆచార వ్యవహారాలలో భాగంగా వస్తోంది. అయితే ఈ విధానం కొంతమందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తూ వుంటుంది.

శవం తల వెనుక భాగంలో ఇలా దీపాన్ని ఉంచడం కొంతమందిలో అనేక రకాల సందేహాలను కలిగిస్తూ వుంటుంది. శవం చీకటిలో ఉండకూడదని కొంతమంది చెబుతుంటారు. మరి అలాంటప్పుడు పగలు సమయంలో కూడా శవం తల దగ్గర దీపం ఉంచుతున్నారు కదా? అని మరి కొందరు సందేహాన్ని వ్యక్తం చేస్తుంటారు. అయితే ఈ విషయంలో శాస్త్రం ఏం చెప్పిందనే విషయాన్ని పరిశీలిస్తే, ఆసక్తికరమైన ... అర్ధవంతమైన సమాధానం లభిస్తుంది.

జీవంతో వున్నప్పుడు వ్యక్తిని సరైన దారిలో నడిపించడానికి దీపం ఎలా సహకరిస్తుందో, జీవాన్ని కోల్పోయిన తరువాత ఆత్మకు సరైన దారి చూపడంలోను దీపం సహకరిస్తుందనే విషయం స్పష్టమవుతుంది. ఏ వ్యక్తి అయినా చనిపోయినప్పుడు, ఆయన ఆత్మ 'బ్రహ్మ కపాలం' ద్వారా బయటికి రావాలనే కుటుంబ సభ్యులు కోరుకుంటారు. ఎందుకంటే బ్రహ్మ కపాలం ద్వారా ఆత్మ బయటికి వచ్చినప్పుడే ఇక ఆ వ్యక్తికి మోక్షం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

ఇలా బయటికి వచ్చిన ఆత్మ పైలోకాలకి ప్రయాణించడానికి రెండు మార్గాలు వుంటాయి. అందులో ఒకటి ఉత్తరమార్గం కాగా, మరొకటి దక్షిణమార్గం. ఉత్తరమార్గం పూర్తి వెలుగుతోను ... దక్షిణమార్గం పూర్తి చీకటితోను కప్పబడి వుంటాయి. వెలుగుతో కూడిన మార్గంలో ప్రయాణించినప్పుడే ఆత్మకు ఉత్తమగతులు కలుగుతాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మకపాలం నుంచి బయటికి వచ్చిన ఆత్మకి ఆ వెలుగు మార్గాన్ని చూపించే ఉద్దేశంతో ఆ స్థానంలో దీపాన్ని వుంచుతుంటారు. తరతరాలుగా వస్తోన్న ఈ ఆచారం వెనుక దాగిన అర్థం ఇదే.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

విశాఖ సమాచారమ్

బుధవారం 20-03-2024

# వృధాపోతున్న విద్య

మనదేశంలో సాధారణ విద్య, సాంకేతిక విద్య, వైజ్ఞానిక విద్య, న్యాయవిద్య, వైద్యవిద్య వంటివి కొన్ని ప్రత్యేకతలు కలిగి ఉన్నాయి. కొన్ని రంగాలలో చదువుకోవాలనుకుంటే చాలా పోటీయే ఉంటుంది. పోటీకి తగినట్లుగానే కౌశల్యం గల విద్యార్థులు కష్టపడి చదివి, సీటు సంపాదించి విద్యాభ్యాసం పూర్తి చేస్తున్నారు. కానీ వారు ఆ రంగంలో మాత్రం కొనసాగకపోవడం వలన వారి విద్య వృధా అవడమే కాకుండా మరొకరికి చదువుకునే అవకాశం లేకుండా పోతోంది.

ఉదాహరణకు న్యాయ విద్య అభ్యసించాలంటే లాసెట్ పరీక్ష రాసి ఉత్తీర్ణులవ్వాలి. మూడు సంవత్సరాలు లేదా ఐదేళ్ల ఈ విద్యను అభ్యసించిన వారిలో సగానికి పైగా వ్యక్తులు ఆ రంగం వైపు కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇక ఉత్తీర్ణులైన వారిలో కూడా తెలివితేటలు, శ్రద్ధ, విషయ పరిజ్ఞానంపై ఆసక్తి, కఠోర పరిశ్రమ చేసేవారు పేరు, ధనం సంపాదించుకుంటున్నారు. కాలక్షేపానికి ఈ వృత్తిని ఎంచుకున్నవారు అమాయకులైన కక్షిదారులను నమ్మించి, వాదించలేక ఓడిపోయి వారికి అన్యాయం లభింపజేస్తున్నారు.

వైద్యరంగం నుంచి కూడా చాలామంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఐఆర్ఎస్‌లుగా తమ ప్రతిభతో ఉత్తీర్ణులై వైద్యవృత్తిని వదిలి ప్రభుత్వ పరిపాలనా రంగంలో నిమగ్నమవుతున్నారు. వీరి కారణంగా కొంతమంది అవకాశాలు కోల్పోవడమే కాకుండా బుద్ధి కుశలత గల వైద్యులు రంగం నుండి తొలగిపోవడంతో వారి సేవలను రోగులు వినియోగించుకోలేకపోతున్నారు.

పలు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో జర్నలిజం-మాస్ కమ్యూనికేషన్ అనే కోర్సు ఉంది. ఈ కోర్సు చదివిన వారిలో 90శాతం తమ డిప్లమాలను లేదా పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీలను అలంకార ప్రాయంగాను, అదనపు విద్యార్హతగాను వాడుకుంటున్నారే గాని వీరెవ్వరూ పత్రికా రంగంలో ప్రవేశించడం లేదు. పాత్రికేయత పట్ల ఆసక్తి కలిగి వృత్తినైపుణ్యతను విద్యాపరంగా నేర్చుకునే ఆసక్తి కలిగిన వారికి వీరి కారణంగా అవకాశాలు లభించడం లేదు. ఇక పీహెచ్‌డీ సీట్ల విషయం కూడా ఇలాగే ఉంది. ఎందుకు వారు పోటీకి ఎగబడుతున్నారో తెలియదు కాని వివిధ రంగాలలో డాక్టరేట్లు సంపాదించిన వారు ప్రభుత్వ ధనాన్ని వినియోగించుకొని చదువుకున్నామన్న ధ్యాసను వదలి తమ పీహెచ్‌డీలను అలంకార ప్రాయంగా తగిలించుకొని పేరుకు ముందు డాక్టర్ అని గర్వంగా ప్రకటించుకుంటున్నారు.

ఈ విధంగా విద్యావకాశాలను తమకున్న తెలివి తేటలతోను, విద్యార్హతలతోను, సౌకర్యాలతోను అందిపుచ్చుకొని వారి కాలాన్ని, ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వారి విషయంలో పరిశీలన జరగాలి. అవకాశాలు ఉన్నాయి కదా అని ఏది పడితే అది చదవడం మరొకరికి అవకాశం లభించకుండా చేయడం, తమ సమయాన్ని కూడా వృధా చేసుకోవడం ఒక రకమైన దండనార్హమైన ప్రవర్తనగా గుర్తించి ఇటువంటి వారికి కొన్ని కఠిన నిబంధనలు విధించాలి. ఆయా వృత్తిపరమైన విద్యను అభ్యసించేవారు కనీసం పదేళ్లపాటు వృత్తికి అంకితం అవ్వాలని, కనీసం ఒక ఏడాది పాటు వృత్తిలో చేరనివారి డిగ్రీలు రద్దు చేసి వారిపై ప్రభుత్వం వెచ్చించిన ధనం వారి నుండి తిరిగి వసూలు చేయాలని నిబంధన విధిస్తే ఇటువంటి వ్యక్తుల వెర్రికి అడ్డుకట్ట పడుతుంది. విద్యావకాశాలను దుర్వినియోగం చేయడం కఠినమైన నేరంగా చట్టం రూపొందించవలసి ఉంది.

ఇంజనీరింగ్ చదువుకున్న వృత్తి విద్యా నిపుణుల వ్యవహారం మరీ ఘోరంగా ఉంది. ఏటా లక్షలాది మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి సాంకేతిక కళాశాలల్లో విద్యార్థులుగా చేరి డిగ్రీలు చేత పుచ్చుకొని ఇంజనీరింగ్ వృత్తివైపు కన్నెత్తి కూడా చూడకుండా వ్యాపారార్హత గల వాణిజ్య పట్టాలకు ఎంబీఏ ద్వారా ప్రయత్నించడం, అనంతరం ఇతర రంగాలలోనో లేదా ప్రభుత్వ గ్రూప్-1 గ్రూప్-2 పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో చేరిపోవడం సర్వసాధారణంగా మారింది. ఏ లక్ష్యంతో వీరు ఇంజనీరింగ్ చదువుతున్నారో ఎవ్వరికి అర్థం కాదు. యువతులు కూడా ఇంజనీరింగ్ విద్య కోసం ఎంతో పట్టుపట్టి లక్షలలో ఉత్తీర్ణులవుతున్నారు. కానీ వారు ఇంజనీరింగ్ విద్యను వదలిపెట్టి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడుతున్నారు. లేదా అలంకారం కోసం ఇంజనీరింగ్ పట్టాను చదువుకుంటున్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రజాధనంతో చదువుకునే విద్యార్థుల్లో సగానికి పైగా మాత్రమే ఇంజనీరింగ్ వృత్తిలో స్థిరపడుతుండగా ప్రైవేట్ కళాశాలల్లో చదివిన వారిలో 90శాతం మంది ఇంజనీరింగ్ వైపే కనెత్తి కూడా చూడటం లేదు.

విద్యావ్యవస్థలో ఈ లోపాన్ని గమనించి విశేషమైన చర్చలు జరిపి విద్యను పవిత్రమైనదిగాను, విలువైనదిగాను, అర్హమైనదిగాను భావించేవారికే అది లభించేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపైనా, మేధావి వర్గంపైనా ఉంది.

-సూరంపూడి వీరభద్రరావు

# వైద్య శాఖకార్మికులు అప్కోస్ లో చేర్చాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగా వైద్య శాఖ లో పని చేస్తున్న కార్మికులు అప్కోస్ లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )జిల్లా ప్రధాన కార్యదర్శి కోనలక్ష్మణ డిమాండ్ చేశారు.

మంగళవారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి లో ఆర్ ఎమ్ వో లక్ష్మణరావు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్ట ప్రకారం ప్రతి నెలా 7వ తేదీలోపు శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి 549 ప్రకారం రూ.16000లు చెల్లించాల్సి ఉంది. కానీ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వం ఆసుపత్రి లో ఒక్కక్క చోట ఒక్కక్క విధంగా జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. కాంట్రాక్ట్ ర్ ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించపోవడం వల్ల కార్మికులు ఒక్క నెల జీతాలు కోల్పోయి పరిస్థితి వస్తుంది.సెక్యూరిటీ సిబ్బందికి ఎ.పి. గెజిట్ ప్రకారం రూ. 12688 లు కనీస వేతనం చెల్లించాల్సి ఉంది.. కానీ రూ. 8200 నుండి 9000 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు.ఒప్పందం ప్రకారం పడకలకు సరిపడా శానిటేషన్ సిబ్బందిని నియమించాలి. అదనపు పని ఒత్తిడితో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారు. కొన్ని ఆసుపత్రులలో పెస్ట్ కంట్రోల్ సిబ్బందిని నియమించ కుండానే బిల్లులు చెల్లిస్తున్నారు. చేస్తున్న వారికి కూడా అరకొర వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు.

సంఘం గౌరవ అధ్యక్షులు ఎల్. వి. రమణమాట్లాడుతూ కార్మికరాజ్య భీమా చెల్లింపులు సక్రమంగా నిర్వహించి కార్మికునికి చేరువలో భీమా వైద్య సౌకర్యం కల్పించాలి. ప్రతి నెలా వేతనం, మినహాయింపులతో కూడిన వ్యక్తిగత సమాచారం ఇవ్వాలి. గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. చట్ట ప్రకారం కనీస సౌకర్యాలైన నియామక ఉత్తర్వులు ఇవ్వాలి. 4 వారాంతపు విశ్రాంతి దినములు, 8 జాతీయ, పండుగ సెలవులతోపాటు 15 సంపాదిత సెలవులు మంజూరుచెయ్యాలి. సంవత్సరానికి 2 జతల యూనిఫారం ఇవ్వాలి. 6 నెలలకోసారి ఆరోగ్య భద్రత పరీక్షలు నిర్వహించాలని కోరారు కార్యక్రమంలో సోమద ల సంతోష్, నూకరాజు, దువ్వాడ కాశి కుంచా చంద్రకళా,కుమారి, సుధీర్, సన్యాసి రావు,అడవి రాజు, వెంకట లక్ష్మి,సత్యవతి, ఈశ్వర్రావు పాల్గొన్నారు.

# 19 మంది వాలంటీర్లపై వేటు




అధికారులు షాక్ ఇచ్చారు. 'సిద్ధం' సభలో పాల్గొనడంతో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 16 మంది వాలంటీర్లపై వేటు పడింది. అంబాజీపేట మండలం మొసలపల్లి, వాకలగరువు, ఇరుసుమండకు చెందిన వాలంటీర్లను సస్పెండ్ చేశారు. ఇటు అనకాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరిని విధుల నుంచి తొలగించారు. పల్నాడు పెదకూరపాడులో పార్టీ మీటింగ్లో పాల్గొన్న ఓ వాలంటీర్పై వేటు వేశారు.

# ఆర్పీఎఫ్ ఎస్ఐగా చలామణి



నల్గొండ: రైల్వే పోలీసు కావాలన్నది ఆమె అకాంక్ష.. అందుకోసం 2018లో జరిగిన ఆర్పీఎఫ్ ఎస్సై పరీక్ష రాసింది. కంటి చూపు సరిగా లేకపోవడం ఆమె పాలిట శాపంగా మారింది. ఎలాగైనా తన తల్లిదండ్రులు, గ్రామస్థులను సంతృప్తి పరచడానికి పోలీసు అధికారిగా ప్రజల్లో చలామణి కావాలని నిర్ణయించుకుని ఆర్పీఎఫ్ ఎస్ఐ అవతారమెత్తింది. విధులకు వెళ్తున్నట్టు దాదాపు ఏడాది పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్థులను నమ్మించింది. పెళ్లి చూపులకు కూడా అదే యూనిఫాంలో వెళ్లి కటకటాల పాలైంది.

కేసు వివరాలను మంగళవారం రైల్వే ఎస్పీ సలీమా మీడియాకు వెల్లడించారు. నార్కట్‌పల్లికి చెందిన మాళవిక హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఆర్పీఎఫ్ ఎస్సై పరీక్షకు హాజరైంది. కంటి చూపు సరిగాలేక అర్హత సాధించలేకపోయింది. ఎలాగైనా తన తల్లితండ్రులు, గ్రామస్థుల ముందు పోలీస్‌గా చలామణి అవ్వాలని నిర్ణయించుకుంది. ఎల్బీ నగర్ ప్రాంతంలో ఆర్పీఎఫ్ పోలీసులు ధరించే యూనిఫాం కొనుగోలు చేసింది. రైల్వే ఎస్సైగా నల్గొండ లో విధులు నిర్వహిస్తున్నట్లు దాదాపు ఏడాది పాటు ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడింది. దేవాలయాలకు వెళ్లి, ప్రముఖులను కలిసి ఫొటోలు దిగి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసేది. చివరికి పెళ్లి చూపులకు కూడా అదే యూనిఫాంలో వెళ్లింది. అబ్బాయి తరపు బంధువులు ఆర్పీఎఫ్‌లో పై అధికారులను ఆరా తీయగా ఆమె అసలు గుట్టు బయట పడింది. వెంటనే అప్రమత్తమైన నల్గొండ ఆర్పీఎఫ్ సిబ్బంది మాళవికను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఆమె మోసాల చిట్టా బయటపడింది. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని ఎస్పీ తెలిపారు.

# ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై కృషి చేద్దాం




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్డిఏ కూటమిలో భాగంగా అరకు పార్ల మెంట్ పరిధిలోని పాడేరు, అరకు, రంపచోడవరం అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ లో బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చెయ్యాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రామకృష్ణ పేర్కొన్నారు, మంగళవారం పాడేరు జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో అయన మాట్లాడారు,నూతనంగా ఎన్డిఏ లో చేరిన టీడీపీ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు, వైసీపీ నిరంకుశ పాలనా పై ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, మహిళలు తీవ్ర అసహనం తో ఉన్నారని అన్నారు, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ గా చూడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారన్నారు, వైసీపీ ఐదేళ్ళ పాలనా లో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ నిస్పృహ లకు గురయ్యారని తెలిపారు, గిరిజన ప్రాంతం లో వైసీపీ చేసిన అభివృద్ధి సూన్యం అన్నారు, నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే వైసీపీ ప్రభుత్వం వాటికీ స్టిక్కర్ లు వేసుకుందని ధ్వజమెత్తారు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కేంద్రం లో మరోసారి బీజేపీ, రాష్ట్రం లో ఉమ్మడి ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు జరగాలని అన్నారు, ప్రజలందరిలో ఉన్న వైసీపీ వ్యతిరేకతను బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీ లు తమ ఉమ్మడి అభ్యర్థులకు అనుకూలంగా మార్చు కోవాలని కోరారు, అరకు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ లో ఏ పార్టీ అభ్యర్థి కి సీటు వచ్చిన అందరూ సమిష్టిగా పనిచేసి వారిని గెలిపించి, రాష్ట్ర, గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆశా భావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందోలి ఉమా మహేష్, మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలి శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఈ ఆర్ ఓ కె.మనోరమ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై యలమంచిలి నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే నియోజకవర్గములో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ ఆర్ ఓ తెలిపారు.

రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణనలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో ఆర్.అప్పలరాజు, మున్సిపల్ కమీషనర్ కె.ఎస్.కొండలరావు,సీనియర్ అసిస్టెంట్ బాలం నాయుడు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నువ్వులతో ప్రయోజనాలెన్నో!



మనం ఎదుర్కొనే అనారోగ్యాలకు 90 శాతం పరిష్కారం మనం తినే ఆహారంలోనే ఉంటుంది. అందులోనూ ఇంటిలో వండే వంటలకు ఉండే ఆరోగ్య రహస్యాలే వేరు. కానీ చాలా మంది ఇంటి ఫుడ్ కంటే బయట ఫుడ్‌కే మక్కువ చూపిస్తారు. కొందరికి ఈ విషయం తెలియక పొరపాట్లు చేస్తే కొందరు తెలిసి కూడా లేనిపోని అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఉదాహరణకు పీసీఓడీ. 80 శాతం మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇందుకు నువ్వులు చక్కటి పరిష్కారం. రోజూ నువ్వులు తింటే పీసీఓడీ సమస్య తగ్గడంతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

నువ్వుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక టేబుల్ స్పూన్ నువ్వులు అంటే 10 గ్రాముల నువ్వుల్లో 4శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అలాగే ఊబకాయం, టైప్ 2 షుగర్ రాకుండా నియంత్రిస్తుంది.

రోజూ క్రమం తప్పకుండా ఒక స్పూన్ నువ్వులు తింటే గుండె జబ్బులకు కారణమయ్యే అధిక కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లు తగ్గుతాయి.

నువ్వుల్లో 15 శాతం సాచురేటెడ్, 41 శాతం పాలీ అన్ శాచురేటెడ్, 39 శాతం మోనో శాచురేటెడ్ కొవ్వులు కలిగి ఉంటాయి. మోనో శాచురేటెడ్ కొవ్వులు.. గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

వేయించిన నువ్వులు తింటే.. వాటిలో ఉండే అక్సలేట్, ఫైటేట్ లు జీర్ణక్రియ, ప్రొటీన్ అబార్షన్ ఆటంకాలను తగ్గిస్తాయి.

నువ్వుల్లో జంతువుల్లో ఉండే అమినో ఆసిడ్ కూడా దొరుకుతుంది. శాకాహారులకు ఇది మంచి ఆహారం.

నువ్వులలో ఉండే లిగ్నాన్స్, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రవాహానికి సహాయపడుతాయి. వీటిలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గిస్తుంది.

ఎముకల పెరుగుదలకు నువ్వులు మంచి ఆహారంగా ఉంటాయి. పొట్టు తీయని నువ్వుల్లో కాల్షియం అధికంగా ఉంటుంది.

రోజూ ఒక స్పూన్ నువ్వులు తినడం అలవాటు చేసుకుంటే.. బరువు తగ్గి శరీరం బిగుస్తుంది. అలాగే నడుం నొప్పి, రుతుక్రమం సమయంలో కడుపునొప్పి రాకుండా ఉంటాయి.

నువ్వులు తింటే థైరాయిడ్ కూడా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. వీటిలో ఉంటే సెలీనియం థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్‌డ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. అందుకు అవసరమైన ఐరన్, విటమిన్ బి6 లను నువ్వులు సరఫరా చేస్తాయి.

## తల్లిపాలలో తెలియని మర్మాలెన్నో!



తల్లిపాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్క బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు కచ్చితంగా అవసరం. ఈ ఆరు నెలలు తల్లిపాలు తప్ప మరొకటి ఇవ్వద్దని చెప్తుంటారు. తల్లిపాల గొప్పతనం గురించి పరిశోధనలో మరో గొప్ప సంగతి బయట పడింది. తల్లిపాలలో మేయో-ఇనాసిటోల్ అనే చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఇది నవజాత శిశువుల మెదడు ఎదుగుదలకు ఉపయోగ పడుతుంది. ఈ విషయాన్ని టిప్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ మధ్యకాలంలో మహిళలు అందం తగ్గిపోతుందని పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం మానేస్తున్నారు. అలాంటి వారి పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్య పరంగా ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొంటారంటున్నారు నిపుణులు. ఎందుకంటే తల్లిపాలు పిల్లలకు ఎంతో మేలు చేస్తాయి.

పుట్టినప్పటి నుండే మెదడులోని అనుసంధానాలు ఏర్పడుతుంటాయి దానికి తోడు మెరుగుపడుతూ వస్తుంటాయి. దీనివల్ల జెన్యు పరమైన అంశాలతో పాటు, జీవితంలో ఎదురయ్యే ఎన్నో అనుభవాలుకు దారి చూపు తుంటాయి. శిశువుల్లో తల్లిపాలు ముఖ్య పాత్రను పోషి స్తాయి, సూక్ష్మ పోషకాలు పుష్క లంగా లభిస్తాయి. శిశువులలో వివిధ దశలో మెదడు ఎదుగుదలను బట్టి తల్లిపాలలోని పోషకాల మోతాదులు మారిపోతుంటాయి. ఇది మరింత ఆశ్చర్యకరం. శిశువుకి జన్మని చ్చిన తర్వాత తొలి నెలల్లో తల్లిపాలలో పెద్ద మొత్తంలో మేయో-ఇనాసిటాల్ ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ సమయంలోనే సినాప్సెస్ అంటే శిశువుల మెదడులో నాడి అనుసంధానాలు చాలా వేగంగా ఏర్పడతాయి. మేయో ఇనాసిటోల్ శిశువుల నాడుల మధ్య ఉన్న అనుసంధానాల పరిమాణం పెరగడానికి దానికి తోడు వాటి సంఖ్య పెరగడానికి తోడ్పడుతుంది. శిశువు పుట్టిన తొలినాళ్ల రక్తంలోని హాని కలిగించేవి మెదడులోకి చేరకుండా అడ్డుకునే బ్యాక్టీరియా అంత సమర్థంగా పనిచేయదు. దీనివల్ల శిశువు మెదడుఆహారానికి చాలా ఎక్కువగా స్పందిస్తుండ వచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఏ దశల్లో ఎంత మేయో-ఇనాసిటాల్ అవస రమనేది తేలకపోయిన, మొత్తానికి మెదడు సంపూర్ణ ఆరోగ్యానికి మంచి ఫలితాలు చూపిస్తుండటం గమనించాల్సిన విషయం. అంతేకాకుండా శాస్త్రవేత్తల పరిశీలనతో మెరుగైన పాలపొడి తయారీకి ఈ అధ్యాయం మంచి ఫలితాలకు ఎంతో తోడ్పడతాయని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. ఇక ఇప్పుడైనా అందం గురించి ఆలోచించకుండా, పిల్లలకు తల్లి పాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మెదడుకి ఎంతో మేలు చేస్తుందని తెలుసుకోవాలి.

## రోజూ పరగడుపున ఒక లవంగం తింటే సమస్యలకు చెక్



ప్రతి భారతీయుడి కిచెన్‌లో తప్పకుండా లభించే మసాలా దినుసు లవంగం. లవంగాన్ని వివిధ రకాల వంటల్లో రుచి, వాసన కోసం వినియోగిస్తుంటారు. కానీ దీంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చాలామందికి తెలియదు. ఇదొక సూపర్ ఫుడ్ లాంటిది. నిత్యం ఎదుర్కొనే చాలా సమస్యలకు దీంతో పరిష్కారం లభిస్తుందంటారు ఆరోగ్య నిపుణులు. ఆ వివరాలు తెలుసుకుందాం..

మనిషి ఎదుర్కొనే వివిధ రకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం ప్రకృతిలో లభించే పదార్థాల్లోనే ఉంది. సాధారణంగా భారతీయులు ఎక్కువగా ఉపయోగించే మసాలా దినుసులు ఆరోగ్యపరంగా చాలా మేలుచేకూరుస్తాయి. ఇందులో లవంగం కీలకమైందిగా చెప్పాలి. మన చుట్టూ లభించే వస్తువులు లేదా పదార్థాలతో ఆరోగ్యాన్ని చాలా వరకు సంరక్షించుకోవడమే కాకుండా ఫిట్‌గా ఉండవచ్చు. లవంగంతో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు బరువు కూడా తగ్గించుకోవచ్చు. రోజూ పరగడుపున లవంగం తినడం వల్ల చాలా లాభాలున్నాయి. పరగడుపున లవంగం తీసుకుంటే ఆరోగ్య పరంగా కలిగే లాభాలేంటో చూద్దాం.

అన్నింటికంటే ముఖ్యమైనది బరువు తగ్గించుకోవడం. మీ బరువు తగ్గించాలంటే లవంగం అద్భుతంగా పనిచేస్తుంది. ఉదయం వేళ సాధారణంగా శరీరం మెటబోలిజం తక్కువగా ఉంటుంది ఈ పరిస్థితుల్లో లవంగం తినడం వల్ల మెటబోలిజం వేగవంత మౌతుంది. ఎప్పుడైతే మెటబోలిజం వేగవంతమౌతుందో జీర్ణక్రియ మెరుగుపడి క్రమంగా బరువు తగ్గుతారు. లవంగం తిన్న తరువాత గోరువెచ్చని నీరు తాగితే మంచి ఫలితాలుంటాయి.

ప్రస్తుతం ఇమ్యూనిటీ అనేది చాలా అవసరంగా మారింది. లేకపోతే వివిధ రకాల సీజనల్ వ్యాధులు ఇట్టే చుట్టుముడుతున్నాయి. ఇమ్యూనిటీని పటిష్టం చేయడంలో లవంగం అద్భుతంగా ఉపయోగ పడుతుంది. లవంగం తినడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు తొలగిపోతాయి. దాంతో రక్తం శుద్ధి చెంది శరీరంలో వైట్ బ్లడ్‌సెల్స్ నిర్మాణం సాధ్యమౌతుంది. అంతేకాకుండా లవంగంలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నందున ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది.

రోజూ పరగడుపున లవంగం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా జీర్ణక్రియకు సంబంధిత చాలా సమస్యలు దూరమౌతాయి. ఒకవేళ మీకు గ్యాస్, అజీర్ణం సమస్యలుంటే పరగడుపున లవంగం తినడంతో ఆ సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు. మరో ప్రధానమైన సమస్య పంటి నొప్పి. లవంగంతో ఈ సమస్య నుంచి వేగంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధానం అనాదిగా అమల్లో ఉన్నదే. పంటి నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు 1-2 లవంగాలను పంటి కింద నొక్కిపెట్టి ఉంచుకోవాలి. లేదా లవంగం నూనె కూడా రాసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల పంటి నొప్పి నుంచి చాలా వేగంగా రిలీఫ్ లభిస్తుంది.

## డెంగ్యూ జ్వరాన్ని అరికట్టడానికి వంటింటి చిట్కాలు




డెంగ్యూ జ్వరం అనేది ప్రాణాంతక దోమల ద్వారా సంక్రమించే వైరల్ ఇన్ఫెక్షన్. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో డెంగ్యూ జ్వరం చాలా వేగంగా విస్తరిస్తోంది.

ఇటీవలి కాలంలో డెంగ్యూ కారణంగా మరణాల సంఖ్య ఎక్కువగా నమోదవుతోంది. దీంతో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న ఈ సమయంలో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భారతదేశంలో డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉన్నందున, లక్షణాలను నిర్వహించడం మరియు రికవరీ ప్రక్రియలో సహాయపడే మార్గాలను కనుగొనడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

వైద్య చికిత్స తప్పనిసరి అయినప్పటికీ, డెంగ్యూ లక్షణాలను తగ్గించడంలో మరియు త్వరితగతిన కోలు కోవడాన్ని ప్రోత్సహించడంలో సాంప్రదాయ గృహ వైద్యాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ కథనంలో డెంగ్యూ లక్షణాలను నియంత్రించడానికి సాంప్రదాయ ఇంటి నివారణలను ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి.

**బొప్పాయి ఆకు రసం:** డెంగ్యూ ఉన్నవారిలో ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువగా ఉండటం ప్రారంభమవుతుంది. ఇది వాస్తవానికి మీకు ప్రమాదకరమైన పరిణామాలను కలిగిస్తుంది. కొన్ని తాజా బొప్పాయి ఆకులను తీసుకుని వాటిని చూర్ణం చేసి రసం తీయాలి. మీ ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడానికి మరియు లక్షణాలను తగ్గించడానికి 2 టీస్పూన్ల సారం రోజుకు రెండుసార్లు తీసుకోండి.

**వేప ఆకు:** వేప ఆకులు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి మరియు డెంగ్యూ జ్వరంతో పోరాడటానికి సహాయపడతాయి. కొన్ని వేప ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ మిశ్రమాన్ని వడపోసి ఈ నీటిని తాగితే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది.

ఇది మీ శరీరం డెంగ్యూ వైరస్‌తో పోరాడేలా చేస్తుంది. అలాగే, డెంగ్యూ జ్వరం వల్ల వచ్చే దురద నుండి ఉపశమనానికి వేపనూనెను స్థానికంగా ఉపయోగించవచ్చు.

**అల్లం:** చిన్న అల్లం ముక్కను గ్రైండ్ చేసి వేడి నీటిలో వేసి మరిగించాలి. అల్లం టీ రుచిని మెరుగుపరచడానికి తేనె మరియు నిమ్మరసం కలపండి మరియు ఈ లక్షణాలను వదిలించుకోవడానికి ఈ అల్లం టీని తాగండి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చాలా ఉన్నాయి.

ఇవి మంటను తగ్గించడానికి మరియు గొంతు నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. తేనె మరియు నిమ్మకాయలు మంటను తగ్గించడంలో సహాయపడే సహజ నివారణలుగా పనిచేస్తాయి. నిమ్మకాయలో విటమిన్ సి కూడా ఉంటుంది, ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

**పసుపు పాలు:** బంగారు పాలు అని కూడా పిలువబడే పసుపు పాలు మీ శరీరానికి అనేక అద్భుతాలు చేస్తాయి. ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టీస్పూన్ పసుపు కలపండి. పడుకునే ముందు ఈ అమృతాన్ని తాగండి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు కోలుకోవడానికి సహాయపడుతుంది.

పసుపు ఒక శక్తివంతమైన సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్, ఇది వాపును తగ్గించడానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. వెచ్చని పాలు పసుపును మరింత సులభంగా గ్రహించేలా చేస్తుంది, ఇది రక్తప్రవాహంలోకి వేగంగా చేరుకోవడానికి మరియు మరింత ప్రభావవంతంగా ఉండటానికి సహాయపడుతుంది.

**వెల్లుల్లి:** వెల్లుల్లి యొక్క కొన్ని రేకలను చూర్ణం చేసి, తేనెతో కలపండి. ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. తేనె మంటను తగ్గిస్తుంది మరియు గొంతును ఉపశమనం చేస్తుంది.

డెంగ్యూ కోసం సాంప్రదాయ ఇంటి నివారణలు వైద్య చికిత్సను పూర్తి చేస్తాయి మరియు డెంగ్యూ లక్షణాల నుండి మీకు ఉపశమనం కలిగిస్తాయి. ఏదైనా నివారణను ప్రయత్నించే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం ద్వారా మీ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వండి.

## జెస్టేషనల్ డయాబెటిస్ వారికి ప్రత్యేకమైన ఆహారం



మీరు డయాబెటిస్‌తో బాధపడుతూ, స్వీట్లను తినడానికి ఇష్టపడితే, టెన్షన్ ఫ్రీగా ఉండండి మరియు రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన ఈ కుకీలను ప్రయత్నించండి. గర్భవతి కావడం నిజంగా ఒక అందమైన అనుభవం. కానీ దాని స్వంత సవాళ్లు లేకుండా కాదు. మధుమేహం ఉన్న మహిళలకు, ఈ సమయంలో వారి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం మరింత కీలకం.

అంతే కాదు, గర్భధారణ సమయంలో హార్మోన్ల హెచ్చు తగ్గుల కారణంగా కొంతమంది మహిళలకు మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో, ఆశించే తల్లికి మరియు త్వరలో పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం.

అయితే ఇలాంటి సమయంలో ప్రెగ్నెన్సీ కోరికలు వచ్చినప్పుడు ఏమి జరుగుతుంది? షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉన్నందున, మీరు ఇష్టపడేది ఏదైనా తినలేరు. కాబట్టి, ఏమి చేయాలి? శుభవార్త ఏమిటంటే, మీకు మరియు మీ బిడ్డకు సురక్షితంగా ఉంటూనే మీ కోరికలను తీర్చగల ఆరోగ్యకరమైన స్నాక్స్ పుష్కలంగా ఉన్నాయి.

**డయాబెటిక్ గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన స్నాక్స్**

1. **కాల్చిన మఖానా (ఫాక్స్‌నట్స్):** తక్కువ కేలరీలు మరియు ఫైబర్ అధికంగా ఉండే ఈ కరకరలాడే మరియు తేలికపాటి స్నాక్స్ తినండి. వారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించ తడంలో సహాయపడ తాయని కూడా పిలుస్తారు, ఇది డయాబెటిక్ గర్భిణీ స్త్రీలకు అద్భుతమైన ఎంపిక.

2. **మూంగ్ దాల్ చాట్:** ఈ ఉప్పగా మరియు రుచిగా ఉండే అల్పాహారం ప్రోటీన్ మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఇది మధ్యాహ్న స్నాక్‌కి సరైన ఎంపిక. మొలకెత్తిన మూంగ్ పప్పు, ఉల్లిపాయలు, టమోటాలు మరియు మసాలా దినుసుల కలయిక సంతృప్తికరమైన మరియు ఆరోగ్యకరమైన స్నాక్ ఎంపికను సృష్టిస్తుంది.

3. **వెజిటబుల్ పోహా కట్లెట్స్:** ఈ రుచికరమైన కట్లెట్స్ చదునైన అన్నం (పోహా) మరియు మిశ్రమ కూరగాయలతో తయారు చేస్తారు. అవి నిస్సారంగా వేయించినవి, వీటిని డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా మారుస్తాయి. పోహాలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఐరన్ అధికంగా ఉంటుంది, ఇది గర్భిణీ స్త్రీలకు ఆదర్శవంతమైన చిరుతిండి .

4. **కాల్చిన తీపి బంగాళాదుంప ఫ్రైలు:** కొన్ని ఫ్రైలను ఆరాటపడుతున్నా, కొవ్వు మరియు కొలెస్ట్రాల్ గురించి ఆందోళన చెందుతున్నారా? బదులుగా ఈ కాల్చిన స్వీట్ పొటాటో ఫ్రైలను ఎంచుకోండి. తీపి బంగాళాదుంపలు ఫైబర్ మరియు విటమిన్ల యొక్క గొప్ప మూలం, మరియు కాల్చినప్పుడు, అవి మధుమేహ గర్భిణీ స్త్రీలకు అపరాధం లేని స్నాక్ ఎంపికగా మారతాయి.

5. **బచ్చలికూర మరియు పనీర్ స్టఫ్డ్ పరాటా:** భారతీయ వంటకాల్లో పరాఠాలు ప్రధానమైనవి, మరియు ఈ స్టఫ్డ్ వెర్షన్ సాంప్రదాయ వంటకానికి ఆరోగ్యకరమైన ట్విస్ట్‌ను జోడిస్తుంది. బచ్చలికూరలో ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది, అయితే పనీర్ ప్రొటీన్‌ను అందిస్తుంది, ఈ స్నాక్‌ను మధుమేహం ఉన్న గర్భిణీ స్త్రీలకు పోషకమైన ఎంపికగా చేస్తుంది.

6. **మసాలా కాల్చిన చిక్‌పీస్:** చిక్‌పీస్, ప్రియమైన చనా, ప్రొటీన్ మరియు ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. చాట్ మసాలా మరియు జీలకర్ర వంటి మసాలా దినుసులతో కాల్చినప్పుడు, అవి మధ్యాహ్నపు కోరికలను తీర్చడానికి సరైన రుచి మరియు క్రంచీ స్నాక్‌గా మారుతాయి.

7. **క్యారెట్ స్టిక్స్‌తో దోసకాయ మరియు పుదీనా పెరుగు డిప్:** వంట మరియు వేయించడానికి ఇబ్బంది పడకూడదనుకునే గర్భిణీ మమ్మా కోసం, ఇది ఉత్తమ ఎంపిక, ఈ రిఫ్రెష్ డిప్ పెరుగు, దోసకాయ మరియు పుదీనాతో తయారు చేయబడింది మరియు క్యారెట్ స్టిక్స్‌తో ఖచ్చితంగా జత చేయబడింది.

పెరుగులో కాల్షియం మరియు ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి, అయితే దోసకాయలు మరియు క్యారెట్లు విటమిన్లు మరియు ఫైబర్ను అందిస్తాయి. మధుమేహం ఉన్న గర్భిణీ స్త్రీలకు ఇది ఆరోగ్యకరమైన మరియు శీతలీకరణ చిరుతిండి ఎంపిక.

డయాబెటిక్ గర్భిణీ స్త్రీ కావడం వల్ల మీరు రుచి లేదా పోషకాహారం విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదు. ఈ ఆరోగ్యకరమైన స్నాక్స్‌తో, మీరు మీ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతూ రుచికరమైన స్నాక్స్‌ని ఆస్వాదించవచ్చు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ పదవ తరగతి వ్రాత పరీక్ష జరుగుతున్న అనకాపల్లి, జడ్పీ హైస్కూల్ ,గవరపాలెం, శ్రీ చైతన్య స్కూల్, రైల్వే స్టేషన్ రోడ్డు, అనకాపల్లి పరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఎస్పీ వెంట అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకరరావు, పాల్గొన్నారు.

## మళ్లీ మీరే మా ఎమ్మెల్యే ఎమ్మెల్యే అలజంగి జోగారావుకి పెద్ద యెత్తున శుభాకాంక్షలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు కి రెండవ సారి పార్టీ టికెట్ ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గం యావత్తు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ పూర్తి మద్దతును తెలియచేయడమే కాకుండా మళ్లీ మీరే మా ఎమ్మెల్యే అని మీ ద్వారావైయస్ జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుని తమ కృతజ్ఞతలు తెలుపుతూన్నము అని వారంతా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు, పురపాలక సంఘం నుంచి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు, పెద్దలు తదితరులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## కామ్రేడ్ చిట్టమ్మడు చేసిన సేవలు మరువలేనివి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహిళా ఉద్యమ నేత మాజీ అనకాపల్లి మున్సిపల్ సిపిఎం కౌన్సిలర్ కామ్రేడ్ పెంటకోట చిట్టమ్మడు 14వ వర్ధంతి సభ అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. చిట్టమ్మడుచిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో నిలదీసేవారు. మున్సిపల్ కార్మికుల రెగ్యులైజేషన్ కోసం జరిగిన పోరాటంలో అటూ కౌన్సిల్ సమావేశాల్లో లేవనెత్తడమే కాకుండా బయట జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని వారికి మద్ధతు తెలియజేసేవారు. నిత్యం ప్రజల్లో వుంటూ తన దృష్టికి ఏ సమస్య వచ్చినా ప్రజలను సమీకరించి ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు పనిచేసేవారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి వారికి బాసటగా నిలిచారు. మహిళాలు సొంతకాళ్ళపై నిలబడాలనే సంకల్పంతో వారికి ఉచితంగా కుట్టిమిషన్స్ శిక్షణ, ఇతర అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు. అనకాపల్లిలో సిపిఎం పార్టీ నిర్మారణంలో విశేషమైన కృషి చేశారు. ఆమె తుదిశ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి, ఎం.అప్పలరాజు, జి.కోటేశ్వరరావు, డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై గ్రామస్తులకు అవగాహన కల్పించిన పోలీసులు






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారుదేవరపల్లి మండలం, నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పోలీసులకు రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా స్కూటర్ పై వస్తున్న వ్యక్తుల లగేజ్ బ్యాగ్ ను తనిఖీ చేయగా 10 కేజీల గంజాయి లభ్యమయింది. అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని, స్కూటర్ ను దేవరపల్లి పోలీసులు. స్వాధీనపరచుకున్నారు.కె.కోటపాడు మండలం, పినగాడి బస్ స్టాప్ వద్ద పోలీసులకు రాబడిన సమాచారం మేరకు అనుమానాస్పద వ్యక్తి లగేజ్ బ్యాగ్ ను తనిఖీ చేయగా 4 కేజీల గంజాయి లభ్యమయింది. అక్రమ రవాణాకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి, గంజాయిని కె.కోటపాడు పోలీసులు. స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు పోలీసులు దాడి చేసి ఒక కేసు నమోదు చేసి, 7గురు నిందితులను అరెస్టు చేసి, .6,130 రూపాయలు- నగదును జిల్లా పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందిపై కేసులు నమోదు చేశారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 15 మంది పై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 242 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.46,580 లు విధించారు.

ప్రజలకు దిశా యాప్పట్ల అవగాహన కల్పించి, 15 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,577 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,853 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 26 కేసులు నమోదు చేసి, 20 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 24 లీటర్ల అక్రమ మద్యం, 61 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకుని, 8,800 లీటర్ల బెల్లం పులుపును పోలీసులు ధ్వంసం చేశారు.

ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# అక్షతల పరమార్ధం

లోకంలో ఉన్నవన్నీ ఏదో ఒకనాటికి క్షతమయ్యేవే. అంటే నశించేవే. కానీ ఏనాటికీ నశించనిది అంటే క్షతం కానిది దైవత్వం ఒక్కటే. దీనికి నిదర్శనమే అక్షతలు. అంటే ముక్కలు కాకుండా నిండుదనం కలిగి ఉండేవి. అవి దైవత్వానికి నిదర్శనాలు. అందుకే పెద్దలు అక్షతలతో ఆశీర్వదించడం మన సంప్రదాయంగా మారింది. షోడశోపచార పూజలో అక్షతలకు ప్రత్యేక స్థానం ఉంది. పూజలో ఏవైనా వస్తువులు లేకపోతే వాటికి బదులుగా అక్షతలు ఉపయోగిస్తారు. ఉదాహరణకు పువ్వులు లేకుంటే పుష్పార్థం అక్షతాన్ సమర్పయామి... గంధం దొరక్కపోతే గంధార్థం అక్షతాన్ సమర్పయామి... అంటూ అక్షతలను ఉపయోగిస్తారు. కానీ అక్షతలకు బదులుగా మరో వస్తువును ఉపయోగించడాన్ని స్మార్త, ఆగమ సంప్రదాయాలు ఒప్పుకోవు. అది అక్షతలకు ఉన్న ప్రత్యేకత.

తలంబ్రాలు లేని పెళ్లిని ఊహించలేము, అక్షతలు లేని ఆశీర్వచనాన్ని సంపూర్ణంగా భావించలేము. ఇంట్లో పూజ చేసుకున్నా, రాములవారి కళ్యాణానికి వెళ్లినా... చేతిలో అక్షతలు లేకపోతే మనసులో ఏదో చింత. ఇంతకీ ఆ అక్షతలకి ఎందుకంత ప్రాముఖ్యత!

అక్షతలు లేదా అక్షింతలు నీటితో తడిపిన బియ్యము. క్షతములు కానివి అక్షతలు అని అర్ధము. భగ్నముగాని బియ్యమును అక్షతలు అంటారు. నిండు గింజలైన అక్షతల వలె మీ జీవితము కూడా భగ్నము కాకుండా ఉండాలని నిండు నూరేళ్ళు జీవించాలని చెప్పడానికి సంకేతంగా అక్షతలను ఉపయోగిస్తాము. పెద్దలు పిన్నలను ఆశీర్వదించేటప్పుడు గాని, పూజాదికములందు గాని, వివాహెూపనయనములందు గాని వాడుట హిందూ ఆచారము.

అక్షతలు అంటే ! - క్షతం అంటే గాయపడటం, విరిగిపోవడం అన్న అర్థం వస్తుంది. కాబట్టి క్రతువులలో వినియోగించే నిండైన బియ్యాన్ని అక్షతలు అంటారు. ఇప్పుడంటే జీవితాలలో సుఖం ఎక్కువైపోయి అన్నం విలువ తెలియడం లేదు. కానీ ఆహారం లేని జీవితాన్ని ఊహించుకోలేం కదా! ధాన్యం కేవలం ఆ ఆహారానికి మాత్రమే కాదు, జీవితంలోని సమృద్ధికి కూడా సూచనగా భావిస్తుంటారు పెద్దలు. అందుకనే మంచికైనా, చెడుకైనా విరగని బియ్యపు గింజలని (అక్షతలు) వినియోగిస్తుంటారు.

పూజలో - భగవంతుని పూజించే సమయంలో అక్షతలను వినియోగించడం పరిపాటి. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. పూజలో ఏ ద్రవ్యం లేకపోయినా కూడా ఆ స్థానంలో అక్షతలను ఉపయోగించవచ్చు. అలా ఎలాంటి లోటూ లేకుండా పూజ సాగిపోయేందుకు అక్షతలు తోడ్పడతాయి. ఇక పూజ పూర్తయిన తరువాత ఆ ఫలాన్ని నలుగురికీ అందించేందుకు కూడా పూజాక్షతలను అందించడం పరిపాటి.

ఆశీర్వచనంలో - పిల్లలు సుఖసంతోషాలతో జీవించాలని, పెద్దలు తల మీద అక్షతలు వేసి ఆశీర్వదిస్తూ ఉంటారు. ఇలా బ్రహ్మరంధ్రం మీద అక్షతలు చల్లడం వల్ల, వారిలోని సానుకూల తరంగాలు మనకి చేరతాయని చెబుతారు. ఒకరి నుంచి ఒకరికి ఇలా 'శక్తిపాతం' ద్వారా అనుగ్రహం లభించేందుకు అక్షతలు తోడ్పడతాయి.

తలంబ్రాలు - పెళ్లిలో వధూవరులు ఒకరి తల మీద మరొకరు పసుపు కలిపిన బియ్యాన్ని పోసుకోవడం చూసేదే. విరగని బియ్యంలాగా తమ జీవితాలు కూడా అక్షతంగా సాగిపోవాలని ఇందులో ఓ సూచన కనిపిస్తుంది. అంతేకాదు! ఒకరిమీద ఒకరు తలంబ్రాలు పోసుకునే చర్యతో వారిరువురి మధ్యా ఒక అయస్కాంత చర్య ఏర్పడుతుందనీ... అది వారు జీవితాంతం కలిసిమెలిసి ఉండటానికి తోడ్పడుతుందనీ చెబుతారు. అదేమో కానీ తలంబ్రాలు పోసుకునే క్రతువుతో ఇద్దరిమధ్యా చనువు ఏర్పడటం మాత్రం అందరూ గమనించేదే!

బియ్యము చంద్రునికి చెందిన ధాన్యము. మనః కారకుడైన చంద్రుడి ప్రభావం బియ్యంపై ఉంటుంది. మానవుని దేహం ఓ విద్యుత్ వలయం. ఆశీర్వదించేవారు చేతిలోకి బియ్యం తీసుకోగానే వారిలోని విద్యుత్ బియ్యానికి అందుతుంది.ఆశీర్వాదించే వారికి చర్మవ్యాధులు ఉంటే ఆ ప్రభావం కూడా ఆశీర్వాదం తీసుకునే వారిపై పడుతుంది. అందుకే క్రిమిసంహారకమైన పసునుని కలిపి, కేవలం విద్యుత్ మాత్రమే స్వీకరించేలా చేసి పసుపు కలిపిన బియ్యాన్ని అనగా అక్షింతలనిచ్చి ఆశీర్వదించమంటారు.పసుపు లేదా కుంకుమ గానీ, కలపని అక్షింతలను పూజాకార్యక్రమాల్లో గానీ, శుభకార్యల్లోగానీ వాడరు

**అక్షింతలు మూడు రకాలు:**

**హరిద్రాక్షతలు:** పసుపు కలిపిన బియ్యం: వీటిని పూజకు, ఆశీర్వదించేటప్పుడు ఉపయోగిస్తారు

**రక్తాక్షతలు:** పసుపు సున్నము కలిపిన బియ్యం

**శ్వేతాక్షతలు:** ఏమీ కలపని తెల్లని

**బియ్యం :** అశుభకార్యాలకు ఉపయోగించునవి

**అక్షతల పరమార్థం ఏమిటి?**

వివాహ శుభకార్యంలో జీలకర్ర, బెల్లం పెట్టే వేళ, మాంగల్యధారణ వేళ, వధూవరులపై ఆహుతులు అక్షతలు చల్లి ఆశీర్వదించడం మన హిందూ సంప్రదాయం. వివాహ శుభకార్యాల్లోనే కాదు, ప్రతి శుభకార్యంలోనూ పెద్దలు, పిన్నలకు అక్షతలు వేసి 'దీర్ఘాయుష్మాన్ భవ, చిరంజీవి భవ, సంతాన ప్రాప్తిరస్తు, ఆరోగ్య ప్రాప్తిరస్తు, సుఖజీవన ప్రాప్తిరస్తు' అంటూ ఆశీర్వదిస్తారు. ఇక దైవసన్నిధిలో సరే సరి, పూజారైతే మంత్రాక్షతలతో అందరినీ దీవిస్తారు. 'అక్షతలు' అనే మాట నుంచి వచ్చిందే 'అక్షింతలు'. క్షతం కానివి అక్షతలు. అంటే రోకలి పోటుకు విరగని, శ్రేష్ఠమైన బియ్యం అన్నమాట. అలాంటి బియ్యాన్ని పసుపు లేక కుంకుమతో, నేతితో కలిపి అక్షతలు తయారు చేస్తారు. నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ధాన్యాన్ని దానవస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్రహాలలో చంద్రుడికి ప్రీతి కరమైన దానవస్తువు బియ్యం. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధినాయకుడు. మనిషి మనసు, బుద్ధి, గుణము, తల్లి, వ్యసనము ఇత్యాదులన్నీ చంద్ర కారకాలే అని అన్నారు పెద్దలు. అందుకే మనిషిపై చంద్రుడి ప్రభావం ఎక్కు వగా ఉంటుంది. ఆ చంద్రుడికి సంకేతమైన బియ్యం కూడా మనిషి మన స్సుపై ప్రభావం చూపుతుంది. మనోధర్మాన్ని నియంత్రిస్తాయి.

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్త్వికాలనే త్రిగుణాలకూ కారకము. పెద్దలు వధూవరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహంలోని విద్యుత్తులో కొంత భాగం ఈ అక్షతలను తాకుతాయి. ఆశీస్సులు ఇచ్చే వాళ్ల నుంచి, పుచ్చుకొనే వాళ్లకి కొంత విద్యుత్ బదిలీ అవుతుంది. ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మననమ్మకం. పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లిదండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో, శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వదించడంలోని ఆంతర్యం, పర మార్థం ఇదే!

మరో సిద్ధాంతం ప్రకారం చూస్తే మనిషి దేహంలో విద్యుత్ కేంద్రాలు ఇరవై నాలుగు ఉంటాయట. వాటిలో ప్రధానమైనది శిరస్సు. ఇది విద్యుదుత్పత్తి కేంద్రమే కాదు. విద్యుత్ ప్రసార కేంద్రం కూడా. తలపై అక్షింతలు వేయడం ద్వారా వాటిలోని విద్యుత్ను గ్రహించి దేహానికి ప్రసారం చేస్తుంది శిరస్సు. అక్షతలుగా ఉపయోగించే బియ్యానికి పసుపు కుంకుమలు కలపడం ఎందుకు? ఆయుర్వేదం ప్రకారం, చర్మ సంబంధ రోగాల్ని అడ్డుకునే శక్తి పసుపుకు ఉంది. పసుపు నుంచి తయారయ్యే కుంకుమకూ ఈ శక్తి ఉంది. అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగ సమస్యలున్నా, పుచ్చు కొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసుపు కుంకుమలు నివారిస్తాయట. అంతేకాక పసుపు కుంకుమలు శుభానికి సంకేతాలు కూడా. ఆధ్యాత్మికంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యం

**భగవద్గీతలో**

'అన్నాద్భవన్తి భూతాని' అని మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పాడు. జీవులు అన్నం చేత పుడతారట. ఈ అన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవంతునిపై అక్షతలు వేసి నమస్కరించడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమే. అక్షతలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది.

తెలుగులో ఈ అక్షతలని తలంబ్రాలు లేదా తలబ్రాలు అని కూడా అంటారు.

**తలను తల యందు పోయబడే, బ్రాలు బియ్యం అని అర్థం.**

పూర్వం వధువు ధాన్యలక్ష్మిగా చెప్పబడింది. ఈ తలంబ్రాల కార్యక్రమంలో బియ్యానికి ఒక ప్రత్యేకత ఉంది. 'ఓ వధువా! నీవు మా ఇంటికి వచ్చాక, మన ఇంట ధాన్యం ఇలా కుప్పతెప్పలుగా విరివిగా ఉండి, మన జీవనానికి' ఆధారభూతమైన ధాన్యంతో మనం నిత్య సంపదల వాళ్ళమై తులతూగుతూ ఉండాలి' అనే భావానికి అనుగుణంగా ఈ తలంబ్రాల కార్యక్రమం సాగుతుంది. వరుడు, వధువు శిరస్సులపై తలంబ్రాలు పోసుకొనే దానికి ముందు, వరుడు ముందుగా వధువు చేతిని దర్భతో తుడిచి, దోసిలిలో రెండు మార్లుగా బియ్యాన్ని వేసి, ఆ మీదట పాలని కొద్దిగా చల్లి తలంబ్రాలకి సిద్ధం చేస్తాడు. తలంబ్రాలు వేసాక వధువు ఇలా చెయ్యాలని ఒక పద్ధతి చెప్తుంది. ఈ కాలంలో పురోహితులే చేయించి పోయిస్తున్నారు. 'ఈ కన్య వంశాన్ని తరింపజేయుగాక పుణ్యం వృద్ధి చెందుగాక. శాంతి, పుష్టి, సంతోషం, అభివృద్ధి, విఘ్నాలు లేకపోవడం, ఆయురారోగ్యాలు అన్నీ వీరికి కల్గుగాక!' అని చదువుతూ అక్షతారోపణం (తలంబ్రాలు పోయించడం) చేయిస్తారు. ఈ చేసిన వివాహకర్మ మొత్తం అక్షతము (నాశనము లేనిది) అగుగాక! అని దీని భావం.

అక్షతలలో, తలంబ్రాలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది. మన పూర్వీకులు ఈ వివాహ శుభకార్యాలలో, ఇతర శుభకార్యాలలో ఏర్పాటు చేసిన సంప్రదాయాల్లో, ఆచారాల్లో ఇంత గూఢార్థం ఉంది. వివాహ సమయంలో నవదంపతులు కలిసి జీవించి ఉండాలనీ, ఆదర్శ దంపతులుగా మెలగాలనీ, వధూవరులపై ఆహుతులు అక్షంతలు చల్లి ఆశీర్వదించడమే అక్షతల కార్యక్రమంలోని అర్థం, పరమార్థం. దాన్ని తెలుసుకుని అందుకు అనుగుణంగా మెలగాలి.

ఆధ్యాత్మికంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యమేనట.. 'అన్నాద్భవన్తి భూతాని' అని భగవద్గీతలో మూడవ అధ్యాయంలో చెప్పబడింది. జీవులు అన్నం చేత పుడతారట. ఈ అన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవంతునిపై అక్షతలు వేసి నమస్కరించడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమేనట. ఇక పెద్దల దగ్గర ఆశిర్వదం తీసుకోనేపుడు పాదాల కెందుకు నమస్కరిస్తాం అంటే మన శరీరం లో తల ఉత్తర ధృవం అయితే పాదాలు దక్షిణ ధృవం.. వ్యతిరేక ధృవాలే ఆకర్షించుకుంటాయి అని మనకు తెలుసు కదా, అప్పుడే శక్తి విడుదల అవుతుంది. అలానే మనం పెద్దల దగ్గర ఆశీర్వాదం తీసుకోనేపుడు మన తలను వారి పాదాలకు తాకించి ఆశీర్వాదం తీసుకుంటాం. అప్పుడు వారి పాదాలలోని దక్షిణ ధృవం మన తల లో గల ఉత్తర ధృవంతో ఆకర్షితమై శక్తిని వెలువరుస్తుంది.. అందుకే మన హిందు సంప్రదాయం లో పెద్దల కాళ్ళకు నమస్కరిస్తాం. కానీ ఇప్పుడు పెద్దల దగ్గర ఆశీర్వాదం తీసుకోవడం అంటే, ఒకరి కాళ్ళ మీద మనం పడటం ఏంటి అనే అహం ఎక్కువ అయిపోయింది. ఒకటి గుర్తుపెట్టుకోండి, మన పెద్దలు మనకన్నా చాలా విషయాలలో అనుభవజ్ఞులు కాబ్బట్టి అలాంటి వారి అనుభవాల నుండి మనం చాలా నేర్చుకోవచ్చు. వారి ముందు అహం చూపించడం లో అర్థం లేదు.. మనం బాగుండాలి అని మనసారా దివించే వారి నుండి దీవెనలు అందుకోవడానికి మనకి అహం అడ్డువస్తే మనమే మూర్ఖులం.

పసుపు హిందువులకు శుభసూచకం, పైగా క్రమిసంహారక శక్తి కలిగిన ద్రవ్యం. అందుకే శుభకార్యాలలో పసుపుతో చేసిన అక్షతలను మాత్రమే ఉపయోగించాలి. తెల్లటి బియ్యాన్ని అక్షతలుగా అశుభకార్యాలలోనూ, ఎరుపురంగు బియ్యాన్ని అక్షతలుగా అమ్మవారి పూజలోనూ వాడటం ఆనవాయితీ.

పసుపు కలిపిన బియ్యం వెనుక మరో మర్మం కూడా కనిపిస్తుంది. మనఃకారకుడైన చంద్రునికి బియ్యం ప్రీతి కలిగిస్తాయి అని చెబుతారు. అందుకే జాతకంలో చంద్రునికి సంబంధించిన దోషాలకు పరిహారంగా బియ్యాన్ని దానం చేయమంటారు. ఇక పసుపు గురుగ్రహానికి ఇష్టమైన రంగు. గురుడు అదృష్టం, కీర్తి, సంతాన ప్రాప్తి, విద్య, ఆరోగ్యం... వంటి సకల శుభాలకూ కారకుడు. అంటే అక్షతలు ఇటు చంద్రునికీ, అటు గురునికీ కూడా ప్రీతి కలగచేసి సకల శుభాలనూ అందిస్తాయన్నమాట.

అక్షతలలో, తలంబ్రాలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది. మన పూర్వీకులు ఈ వివాహ శుభకార్యాలలో, ఇతర శుభకార్యాలలో ఏర్పాటు చేసిన సంప్రదాయాల్లో, ఆచారాల్లో ఇంత గూఢార్థం ఉంది. వివాహ సమయంలో నవదంపతులు కలిసి జీవించి ఉండాలనీ, ఆదర్శ దంపతులుగా మెలగాలనీ, వధూవరులపై ఆహుతులు అక్షంతలు చల్లి ఆశీర్వదిం చడమే అక్షతల కార్యక్రమంలోని అర్థం, పరమార్థం. దాన్ని తెలుసుకుని అందుకు అనుగుణంగా మెలగాలి. అంతేగాని science పేరు తో sense లేని మూఢనమ్మకాలు అనే పేరు మాత్రం పెట్టకండి ప్లీజ్ ఎందుకంటే మన పూర్వీకుల శాస్త్రీయత నేటి science పెద్దలకు అందని ద్రాక్ష కనుక అవి వారికి పుల్లనే....

# జగనన్న అభివృద్ధిని చూసి వైసీపీ పార్టీలోకి వస్తున్నారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం టిడిపి సీనియర్ నేత గంపల వెంకట రామచంద్ర రావు, ఆయన సతీమణి సంధ్యారాణి, అదేవిధంగా గతంలో ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సోమవారం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛము ఇచ్చి అభినందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంవివి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం మరియు అభివృద్ధి చూసి వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు. వై.యస్ జగన్మోహన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సీనియర్ నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించారని, ఇప్పటికే నియోజకవర్గంలో కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాలు అభివృద్ధి, సామాజిక భవనాల అభివృద్ధి చేపట్టమన్నారు. ఈ ప్రాంతంలో గడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధిని గమనించి రానున్న ఎన్నికలలో లిలిఏపీ సీఎం గా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికిలి మద్దతు ఇవ్వాలని, తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రములో గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పార్టీ శ్రేణులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సీతారాములకు అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయం అర్చకులు చాణక్య శ్రీహర్ష సంయుక్తంగా వేదమంత్రాల నడుమ సీతారాములకు పంచామృత అభిషేకాలు, కళ్యాణ మహోత్సవం గావించారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాసరావు నీరజవల్లి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే అదీప్ రాజు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మడకపాలెం గ్రామంలో జువ్వమాంబ పండుగ మహోత్సవ సందర్భంగా మంగళవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి శ్రీనివాసరావు పిఎసిఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు శాలువా తో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వార్డ్ మెంబెర్ లు మడక అప్పారావు , మడక ధార రాజు, వై.సి.పి కన్వీనర్ మడక విజయ గణేష్, కోరుకొండ వెంకట రమణ, మాడకపాలెం వై.సి.పి నాయకులు,కార్యకర్తలు, జువ్వమంబా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత మగ్గం శిక్షణ

## సర్టిఫికెట్లు అందజేసిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తుంగ్లాంలోని శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అక్కడి బీహెచ్ఈఎల్ భజన మండలిలో నిర్వహించిన ఉచిత శిక్షణా శిబిరం ముగింసింది. గత నెల ఫిబ్రవరి 15నుంచి ఈ నెల 19వరకు ఆయా ప్రాంతాల వారికి మగ్గం, జర్దోసీపై ఉచిత శిక్షణ అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, శ్రీ సత్య సాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు పీఆర్ఎన్ఎస్ నాయుడు, ఏపీ స్కిల్ డెవలెప్మెంట్ ఇన్‌చార్జి అమ్మాజీ, బీహెచ్ఈఎల్ సమితి కన్వీనర్ రమేష్, తుంగ్లాం భజన మండలి కన్వీనర్ కొల్లి వెంకటరావు, బికుల నందీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సమత కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు ఫార్మా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాడీ కంపోజిషన్, బి.ఎం.ఐ, బి .ఎం.డి, బి.పి,న్యూట్రిషన్ వాల్యూస్ వంటి పరీక్షలే కాకుండా ఆడవాళ్ళ గైనిక్ సమస్యల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర గారు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్. జి. శ్రీనివాసరావు మరియు ఫార్మా సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి, కో-ఆర్డినేటర్ సరోజిని, న్యూట్రిషనిస్ట్ మేరీ సరళ మరియు లావణ్య, వ్యాయామ విభాగ అధిపతి జి.రామకృష్ణ మరియు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ బి.రాజేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 100 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# కొణతాల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జెండాలు వేరైనా అజెండా ఒకటేనని వైసిపి ప్రభుత్వాన్ని దించడమే మన ముందున్న ఏకైక లక్ష్యమని ఉమ్మడి అభ్యర్థి జనసేన అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ మంగళవారం స్థానిక రింగ్ రోడ్డులోనున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడేరు. మీ కుటుంబ సభ్యుల్లో ఒకడిగా నన్ను గుర్తించి గెలిపించాలని టిడిపి అనకాపల్లి ఉమ్మడి అభ్యర్థి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు అధ్యక్షతన మంగళవారం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పరిపాలనా దక్షుడు అయిన చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మన అందరి ముందు ఉన్న లక్ష్యం అన్నారు.. ఆదివారం చిలకలూరిపేటలో జరిగిన ప్రజా గళంతో రాష్ట్రంలో నడుస్తున్న ప్రభుత్వం పతనం ప్రారంభమైందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని తెలిపారు ..ఈ ప్రభుత్వానికి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. జాబ్ క్యాలెండర్.. మద్యపానం నిషేధం.. వంటి హామీలను పట్టించుకోలేదన్నారు పోలవరం ప్రాజెక్టు ఊసు ఎత్తలేదు అన్నారు... 20 ఏళ్ళు వెనక్కి రాష్ట్రం వెళ్లిందన్నారు. ప్రభుత్వానికి 100 తప్పులు పూర్తి అయ్యాయని మోడీ వదిలిన సుదర్శన చక్రానికి జగన్ ప్రభుత్వం పటాపంచలు కాక తప్పదన్నారు ..అందరూ ఆశీర్వదిస్తే అనకాపల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామన్నారు.. జనసేన టిడిపి బిజెపి స్టీరింగ్ కమిటీలుగా ఏర్పడి నియోజకవర్గం స్థాయి నుండి బూత్ స్థాయి వరకు ప్రజల్లోకి గ్లాసు గుత్తులు తీసుకు వెళ్లాలన్నారు ..4000 రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఇస్తుందని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.. టిడిపి నాయకులే నాయకత్వం వహించి దిశా నిర్దేశం చేసి మూడు పార్టీలను ముందుకు నడిపించి ప్రజల ఆదరణ పొందాల్సిన అవసరం ఉందన్నారు.. ఎవరి బూత్ పరిధిలో వారు పనిచేయాలని సూచించారు.. ముందుగా జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ జిల్లా టిడిపి అధ్యక్ష పదవిని కాపులకు అప్పగించడం జరుగుతుందన్నారు .ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. పట్టణ అధ్యక్షుడు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ కొణతాల రామకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. బొలిశెట్టి శ్రీనివాసరావు నీల బాబు తదితరులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బోడి వెంకట్రావు కుప్పిలి జగన్ కోటి రామకృష్ణ .రత్నకుమారి పొలిమేర నాయుడు కర్రి బాబి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్ల క్రైస్తవ భూమి ఆక్రమించారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యుడు ఎం వి వి సత్యనారాయణ ను జైలుకి పంపిస్తా అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీ లో గల పార్టీ కార్యాలయంలో మంగళ వారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎం.పి. ఎం వి వీ రూ.500 కోట్ల క్రైస్తవ భూమి ఆక్రమించారు. ఆయన మీద కేసులు వేసి జైలుకి పంపిస్తాను అని హెచ్చరించారు.

మెగా క్రిస్టల్ మీద కూడా కేసు వేస్తాను. రూ.ఐదు లక్షల కోట్ల అవినీతి చేశారు అని బాబు, జగన్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.

ఎన్ టి ఆర్ కి భారత రత్న కోసం పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నాను. చంద్రబాబు మోసగాడు అని ఎన్ టి ఆర్ చెప్పే వారు అని ఆయన గుర్తు చేశారు.

బాబు మోహన్ తమ పార్టీ తరపున వరంగల్ నుంచి పోటీ చేస్తారు. తాను ఎస్ కోట, పిఠాపురం నియోజక వర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలి అని పార్టీలో పలువురు కోరుతున్నారు అని తెలిపారు. బిజెపి అంటే బాబు జగన్ పవన్ కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. షర్మిలను చూసి ప్రజలు కాంగ్రెస్ కి ఓట్లు వేయొద్దని కోరారు. బిజెపి మత తత్వ పార్టీ, ఏపికి హోదా ఇవ్వ లేదు, పోలవరం పూర్తి చేయలేదు అని మండి పడ్డారు. టీడీపీ జన సేన తో పొత్తు మీద మోడీ మదన పడుతున్నారు. ఇటీవల జరిగిన సభలో మోడీ జగన్ మీద విమర్శలు చేయలేదు అని గుర్తు చేశారు. తాను విశాఖ ఎంపిగా పోటీ చేస్తాను అని తెలిపారు.

పవన్ కల్యాణ్, ముద్ర గడ పద్మనాభం కూడా అమ్ముడు పోయారు. కాగా, 33 అంశాలతో త్వరలో మేని ఫెస్టో విడుదల కానుంది అన్నారు. రుషి కొండలో అక్రమంగా నిర్మాణాలు జరిగాయి. ఎన్నికల సంఘం, హై కోర్టు ఆదేశాలతో ఎన్నికలు రెండు నెలలు వాయిదా వేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారు. ప్లాంట్ కి 33 వేల ఎకరాలు భూమి వుంది 8 వేల కోట్ల నిధులు అమెరికా నుంచి తెస్తాను అదాని కంపెనీ కి తక్కువ ధరకు ప్లాంట్ అమ్మేస్తున్నారు అని ఆరోపించారు.

అమరావతి లో అవినీతి, చంద్ర బాబు నాయుడు, జగన్ హయాంలో జరిగిన అవినీతి మీద పోరాటం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత, కౌంటింగ్ కి 43 రోజుల వ్యవధి ఎందుకు, అక్కడ ఈ వి ఎం మిషన్లు మార్చేసే అవకాశం వుంది. హై కోర్టులో రెండు పిల్స్ వేసాను. రాష్ట్రంలో బహుజనుల కు అధికారం దిశగా ప్రచారం చేస్తున్నాము అని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రవి కుమార్ కూడా పాల్గొన్నారు.

# మోదకొండమ్మ ఘటాలను ఎత్తుకున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** శ్రీనాథ శ్రీనివాసరావు పరమేశ్వరి దంపతులు ఏర్పాటు చేసిన మోదకొండమ్మ పండుగ మొక్కును ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని మోదమాంబ ఘటాలు ఎత్తుకొని శ్రీనివాసరావు ఇంటి నుంచి గుడి వరకు 58 ఘటాలతో భారీ సంఖ్యలో కోలాటాల నృత్యాలు, డీజే భజాలు, తప్పెటగుల్లుతో సాగారు.

# భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామపారాయణ



**ఖరగ్పూర్, (విశాఖ సమాచారమ్):** వేంకటేశ్వర ఆలయ పర్య వేక్షణలో తెలుగువారంతా కలిసి డాక్టర్ గరికపాటి నరసింహా రావు ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణ సోమ వారం పాతకోళీ బాలాజీ కల్యాణ మండపంలో నిర్వహించారు. మొత్తం 39,34,224 సార్లు లలితా సహస్రనామం పారాయణం చేశారు.




# అభివృద్ధి ప్రదాతకు అభినందనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికలకు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పేరు ప్రకటించడంతో పలు స్వచ్ఛంద సంస్థలు నుండి, సేవా సంఘాలు నుండి, స్థానికుల నుండి,నాయకులు నుండి అభినందనలు వెలు వెత్తుతున్నాయి. ఈ మేరకు శ్రీ కె కె రాజు గారు పేరును ప్రకటించడంతో వివిధ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో శ్రీ కె కె రాజు గారి కి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన కె కె రాజు గారి గెలుపుకి పూర్తిస్థాయిలో శ్రమించి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలు సేవా సంఘం సభ్యులు, పార్టీ శ్రేణులు,అభిమానులు హామీ ఇచ్చారు.

# నల్ల మారమ్మ అమ్మవారిని దర్శించుకున్న భరత్ కుమార్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలం లోగల, సీతా నగరం గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవత శ్రీ నల మారమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సత్క రించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సెటిల్‌మెంట్ బాలాజీ టెంపుల్ ప్రాంగణంలోడాక్టర్ గరికపాటడాదో దంపతులకు సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పురాణీ సెటిల్‌మెంట్ బాలాజీ ఆలయ ప్రాంగణంలో పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రసంగం వైభవంగా ముగిసింది. ఖరగ్పూర్ (పశ్చిమ బెంగాల్): నగరంలోని ఓల్డ్ సెటిల్‌మెంట్ బాలాజీ టెంపుల్ ప్రాంగణంలో గురు పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు రెండు రోజుల ఆధ్యాత్మిక ప్రసంగ కార్యక్రమం వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గురుదేవుల ఆశీస్సులు పొందారు. మార్చి 18న మహిళలు ఆ సందర్భంలో సుమారు 34వేలు సార్లు లలితా సహస్రనామ స్తోత్రాన్ని చదివారు కార్యక్రమంలో కొంతమంది ప్రత్యేక వ్యక్తులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 40,000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలాజీ ఆలయ కమిటీ నిర్వహించింది.

## వాకర్స్ తో ముచ్చటించిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు పరిధి సీతమ్మధార స్నిపర్ పార్కు,హిల్ వ్యూ పార్కు,24వార్డు టీపీటీ కోలని బృందావనం పార్కును వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు, వార్డు కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డితో కలిసి మంగళవారం సందర్శించారు. ఈమేరకు పార్కుకి వచ్చిన పలువురు వాకర్స్ తో కొంతసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.వాకర్స్ తామంతా మీకు మద్దతు అందిస్తామని హమీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హరివర్మ,కోడూరిపాటి శ్రీను,ప్రవీణ్ వర్మ,సెక్యురిటి శ్రీను,బాబు, బల్లా శ్రీను,అంబటి శైలేష్,యం.సునీల్, గుడ్ల అశోక్ రెడ్డి,సమ్మెట్ల వెంకటేష్, కె.సత్యనారాయణ, బోట్టా రాజు, నవీన్,లోకేష్, పార్కులు అసోసియేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దర్శనం చేసుకున్న పంచకర్ల



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఈ బోనంగి, మడక పాలెం గ్రామ దేవతలు శ్రీ శ్రీ పోలమాంబ , జువ్వ మాంబ అమ్మవార్ల దర్శనం మంగళవారం పెందుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అయిన పంచకర్ల రమేష్ బాబు చేసుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వీరితో పాటు పరవాడ మండలం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు...
## మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో అన్ని పరీక్షా కేంద్రాలలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం పరీక్ష అనంతరం పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ రెండవరోజు హిందీ పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో అన్ని కేంద్రాలలో జరిగాయని ఆయన తెలిపారు.స్థానిక గురు పాఠశాలలో 199 మంది హాజరుకావాల్సి ఉండగా 197 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. గురుకుల పాఠశాలలో 239 మందికి గాను 233 బాలుర ఉన్నతపాఠశాలలో 98మందికి గాను 90, వేంపాడు హైస్కూలు పరీక్షా కేంద్రంలో 219 కిగాను 208, గొడిచర్ల హైస్కూలు పరీక్షా కేంద్రంలో 244 కిగాను 237 మంది హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. మండలంలో అన్ని పరీక్షాకేంద్రాలలో కలిపి మొత్తం 999 మంది హాజరు కావాల్సి ఉండగా 965మంది హాజరయ్యారని, 34 మంది పరీక్షలుకు హాజరుకాలేదని గణాంకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాలలో ఛీఫ్, డీ.వో, ఇన్విజిలేటర్లు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తో సహ సెల్ ఫోన్లు పరీక్షా సమయాలలో ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు నిషేధించడం జరిగిందని ఆయన అన్నారు.


## వైద్య ఆరోగ్య శాఖ గ్రీవెన్స్ కు 20 అర్జీలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. జగన్నాథరావు ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలకు సంబంధించిన సమస్యలపై వైద్య ఆరోగ్య కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3గం లకు గ్రీవెన్స్ నిర్వహించడం జరిగింది. మొత్తం 20 అర్జీలను ఉద్యోగులనుండి స్వీకరించారు. వీటిపై పరిశీలన చేసి, చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ కె ప్రోగ్రాం అధికారి డా. రఘుకుమార్, సీనియర్ సహాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోస్తాంధ్రాలో ఉరుములు పిడుగుల తో వర్షం




ఐఎండి సూచనల ప్రకారం జార్ఖండ్ నుండి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని దీని ప్రభావంతో కోస్తాంధ్రలో బుధవారం వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉండండి. దయచేసి వ్యవసాయ మరియు ఉపాధి పనుల్లో తగు జాగ్రత్తలు తీసుకోండి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేటప్పుడు చెట్లు,టవర్స్,పోల్స్ క్రింద ఉండకండి. పొలాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదు. సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందండి.



## పదో తరగతి పరీక్షలు రాస్తున్న 53 ఏళ్ల మహిళ

**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** పదో తరగతి పరీక్ష రాసిన 53ఏళ్ల మహిళ చదువుకోవాలనే తపన ఉండాలి కాని వయసుతో సంబంధం లేదని నిరూపించారు వివరాల్లోకి వెళితే పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మిపురం మండలానికి చెందిన పెద్దమ్మి. మూలపాడుకి చెందిన 53 ఏళ్ల పెద్దమ్మి సోమవారం పదోతరగతి పరీక్షలకు హాజరయ్యారు. 7వ తరగతి వరకు చదివిన ఆమె అనివార్య కారణాలతో చదువు ఆపేశానని, చదువుపై ఆసక్తితో మళ్లీ పరీక్షలు రాస్తున్నట్టు తెలిపింది. సోమవారం పరీక్ష రాసేందుకు భద్రగిరి ఏపీఆర్ కేంద్రానికి వచ్చారు.

## వైభవంగా సీతానగరం శ్రీ నల్లమారమ్మ తల్లి పండగ మహోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని సీతానగరంలో కొలువైన గ్రామ దేవత, భక్తులు కోరిన కొర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ నల్లమారమ్మ తల్లి పండగ మహోత్సవం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు దాడి రత్నాకర్‌ని సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశారు. రత్నాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ గ్రామస్థులందరికి ఆ నల్లమారమ్మ తల్లి చల్లని దీవెనలు అందించి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు చెప్పారు. పండగ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమపూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవస్థాన కమిటీ ఆలయ ప్రాంగణం వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టింది. పండగ సందర్భంగా గ్రామంలోని పలు చోట్ల నేల వేషాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. సతకంపట్టు వద్ద బాలనాగమ్మ పౌరాణిక నాటకం, తగ్గేదే లే డ్యాన్స్ షో, రామాలయం దగ్గర డ్యాన్స్ బేబి డ్యాన్స్, నల్లమారమ్మపుట్టక వద్ద డాన్స్ ధమాకా, పాల కేంద్రం వద్ద ఆర్.ఆర్.ఆర్. సినీ గీతాల నృత్య కార్యక్రమాలు పలు చోట్ల ప్రదర్శితమయ్యాయి. తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు గంగుపాం సత్యనారాయణ దొర, గంగుపాం సర్వేశ్వరరావు, బొబ్బాది రమణ, తెల్లాకుల ప్రసాదరావు, సుంకర చంటిబాబు, తాచుపల్లి నాగేశ్వరరావు, కనుమూరి రామరాజు, న్యెదాన అప్పారావు, దాడి కన్న అప్పారావు, సర్పంచి సుంకర చంటిబాబు, గ్రామ పెద్దలు, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బాబును అధికారం లోకి తీసుకొని రావాలి..



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో దోసలపాడు గ్రామంలో టిడిపి నాయకులు పక్కుర్తి నాగేశ్వరరావు, పక్కుర్తి రాజు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ వై బోయిన రమణ నాయకత్వంలో టిడిపి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ముఖ్యఅతిథిగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలిల తో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతుందని ఇసుక మద్యం దందాలు జరుగుతున్నాయని నిత్య అవసర వస్తువులు ధరలు పెరిగి కరెంట్ చార్జీలుపెరిగి రవాణా చార్జీలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జగన్మోహన్ రెడ్డి అబద్ధాలతోహమీలిచ్చి గద్దెనెక్కారని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే పోలవరం పూర్తయి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని మన ప్రాంతంలో కంపెనీలు వచ్చి నిరుద్యోగ యువత సమస్యలు తీరుతాయని వెంకటేష్ అన్నారు. అందరుఓటును సద్వినియోగం చేసుకుని విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే బీసీలకు చట్టబద్ధత కల్పించడం 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 4000 రూపాయలు పెన్షన్ బిడ్డ పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు పెళ్లి కానుక ప్రతి మహిళకు 1500 రూపాయలు సంవత్సరానికి మూడు గ్యాస్ బండలు పెట్టుబడి నిధి కింద ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు అనేకమైన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఐటీడీపి మండల ఇంచార్జి గంట్యాడ రమేష్ ప్రగడ బుజ్జి, జోగిరాజు,పక్కుర్తి నాగేశ్వరావు, శ్రీను,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దాంపత్యం ఒక శాశ్వతబంధం

దాంపత్యం ఒక శాశ్వతబంధం. కానీ ఆ బంధంలో చాలాచోట్ల పగుళ్ళు కనిపిస్తున్నాయి. భార్యతో భర్త, భర్తతో భార్య సర్దుకుపోలేని పరిస్థితులు ఎక్కువౌతున్నాయి. ఇటీవల కోర్టుల్లో అత్యధికంగా వస్తున్నవి విడాకుల కేసులే. ప్రేమించి పెళ్ళాడిన వారు కూడా అనతికాలంలోనే విడాకులకోసం ముందుకు వస్తున్నారు.

పటిష్టంగా ఉండవలసిన భార్యాభర్తల బంధంలో ఈ చీలిక ఏమిటి? ప్రధానంగా ఈ బంధం గొప్పతనం తెలియకపోవడమే దీనికి కారణం.

ఒకరిలో ఒకరికి నచ్చనివి తారసపడడం సహజమే. అన్నివిధాలా ఏ వ్యక్తీ మరొక వ్యక్తిని తృప్తిపరచలేడు. కానీ 'ప్రేమ' అనే మౌలికాంశం ఉన్నప్పుడు క్షమ, సర్దుబాటు ఉంటాయి. ఒకరు కొన్నింటిలో రాజీపడితే, ఇంకొకరు మరికొన్నిటిలో రాజీ పడతారు. జీవితమే ఒక రాజీ.

మనకున్న శరీరంతో దానికి వచ్చే రుగ్మతలతో మనం రాజీ పడుతున్నట్లే - ముఖ్యమైన మానవ సంబంధాలతోనూ రాజీ పడాలి. ఒక అవేశం, ఒక అసహనం బలమైన అనుబంధాల్ని తెంచకూడదు.

కలిసిరాని కాలం, పరిస్థితులు ఎలా ఉన్నా 'ప్రేమ'తో ఒకరినొకరు అర్థం చేసుకుని, ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విధంగా చెరి ఒకరు క్షమను పాటించినప్పుడు అనుబంధం నిలుస్తుంది.

కుటుంబవ్యవస్థ - ఈ దేశం సాధించుకున్న గొప్ప అంశం. దానికి మూలం దాంపత్య ధర్మమే.

పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణులు, సీతారాములు అంటూ దాంపత్య ధర్మాన్ని దేవతా స్థానంలో ఉంచి ఆరాధించే సంప్రదాయం మనది. ఆ దేవదంపతులకు అనేకమార్లు కళ్యాణాలు చేస్తూ - ఆ ఉత్సవాల ద్వారా వివాహవ్యస్థలోని పవిత్రతనీ, దాంపత్యంలోని శాశ్వతత్వాన్నీ గుర్తు చేసుకుంటాం.

ముఖ్యంగాఇరువురికీ లభిస్తున్న ఆర్థిక స్వేచ్ఛకూడా విడిపోవడానికి తెగించడంలో ముఖ్యకారణమవుతోంది. రెండవది తీవ్రమైన అసహనం. మూడవది తమ కుటుంబం, పిల్లల భవితవ్యం గురించి ఆలోచించలేకపోవడం.

**ముఖ్యవిషయం:**

మన కాస్త సహనం - శాశ్వతమైన ఒక ధర్మాన్ని నిలబెడుతుంది. పతి ఎలా ఉన్నా సహించే పతివ్రతల కథలు మనకి కొన్ని పురాణాల్లో కనిపిస్తాయి. అవి అతికొద్ది, కానీ ఆ కథల అసలు సందేశం పతులు దుర్మార్గంగా ఉండాలని చాటడం కాదు. సహనంతో తమ బంధాన్ని నిలిపి, ఒక ధర్మాన్ని గౌరవించిన త్యాగంలోని దివ్యత్వాన్ని కీర్తించడమే వాటి పరమార్థం.

**'స్త్రీని నోటితో గానీ, చేతితో గానీ హింసించరాదు'** - అని వైదిక సంస్కృతి చాటుతోంది. విజ్ఞానంలో,గృహనిర్వహణలో స్త్రీ మహారాణి. ఇంటి సంపద ఆమె చేతులపైననే విని యోగింపబడాలని శాస్త్రం చెబుతోంది.' సామ్రాజ్ఞీభవ' అంటూ వివాహక్రియలో వరుడు, వధువును మంత్రపూర్వకంగా జీవితంలోకి ఆహ్వానిస్తాడు. ఇరువురూ కలిసి మంచి స్నేహితులుగా మసలాలి - అని వేదం బోధిస్తోంది. సప్తపది - సఖ్యానికి సంకేతం.

**'సఖా సప్తపదా భవ'**

ఏడడుగులతో స్నేహాన్ని సాధించి, దేవతల సాక్షిగా చివరివరకు -"ప్రాణం, శరీరం' లా కలిసి ఉండాలి అనే ఆకాంక్ష ఆ పెళ్ళి మంత్రాలలో కనిపిస్తుంది.

స్నేహంలో క్షమించడం, రక్షించడం, ప్రేమించడం,పాలుపంచుకొనడంలో ప్రధానాంశాలు. అవన్నీ భార్యాభర్తల బంధంలో ఉంటాయి - ఉండాలి.

భర్త అల్పాయుష్కుడని తెలిసినా అతడిని అంటిపెట్టుకొని, తన తపశ్శక్తితో కాలాన్నే శాసించి, తన పతిని బ్రతికించుకున్న సతీ సావిత్రిలోని ధైర్యం స్త్రీ ఔన్నత్యానికి ప్రతీక. ప్రతికూల పరిస్థితుల్ని చాకచక్యంగా సానుకూల పరచుకోవడమే ఘనత కానీ, పరిత్యజించడం శ్రేయస్సు కాదు.

నల దమయంతుల చరిత్ర, ఇతిహాసంలో ఒక మణిపూస, దాంపత్యంలోని విలువని చాటే అద్భుత వృత్తం. కాలం కలిసిరాని పరిస్థితి జీవితంలో ఒక్కొక్క దశలో ఎవరికైనా తప్పనిసరి. ఆ సమయంలోనే ఉద్రేకాలకు లోనుకాకుండా, ప్రశాంత చిత్తంతో, చాతుర్యంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించే సంయమనం ప్రదర్శించాలి.

ద్యూతంలో తన భర్త ఓడిపోయాక, పిల్లల్ని తన పుట్టింటి రక్షణలో ఉంచినప్పటికీ, తాను మాత్రం పతికి తోడుగా అడవులకు వెళ్ళింది. దమయంతి. కానీ తనతో పాటు ఆట అగచాట్లు పడడం ఇష్టం లేని నలుడు, అడవిలో ఆమెను విడిచి వెళ్ళాడు. తాను కనపడకపోయేసరికి - ఆమె విధిలేక పుట్టింటికి వెళ్ళి రక్షణ పొందుతుందని అతడి ఊహ.

తన భర్త బుద్ధిని ఏదో అదృశ్య శక్తి (కలిపురుషుడు) శాసిస్తోందని గ్రహించిన దమయంతి, అనేక అవరోధాల నెదుర్కొని తన పుట్టినింటికి చేరుకుంది. కానీ అక్కడ ఉంటూనే తెలివిగా ఆమె నలుని జాడను తెలుసుకొని అతడిని తిరిగి చేపట్టింది. ఇక్కడ దమయంతి ఘనతనే పురాణకర్త శ్లాఘించారు.ఓర్పు, సర్దుబాడు - ఎప్పటికైనా గెలుస్తాయి.

సృష్టిలో 'అవసరం' అనిపించిన వాటికోసం ఎన్నో సర్దుబాట్లు, సహనాలు, రాజీపడడాలు ప్రతివ్యక్తి జీవితంలోనూ మామూలే. ఆ అంశాలే వివాహ బంధంలో కూడా అమలుపరిస్తే సుఖసంతోషాలు సహజంగా లభిస్తాయి.

భార్యాభర్తల బంధం ధనంకంటే గొప్పది. కేవలం ఆర్థికవసరాల వల్లనే కలిసి ఉండడం, ఆర్థిక స్వాతంత్ర్యం వలన విడిపోవడమ్ అనే తేలికపాటితనం దాంపత్య బాంధవ్యంలో తగదు. కడదాకా మిగిలే కమ్మని బంధం ఇది ఒక్కటే. రెక్కలు వచ్చి పిల్లలు ఎగిరివెళ్ళిపోయినా, పండుటాకులై ఒకరికొకరు మిగిలేది దంపతులే. ఒడుదుడుకుల్లో తోడై, బ్రతుకు పయనంలో ప్రయాణించి అలసి, పడమటి సంధ్యారాగంలో జంట స్వరాలుగా మిగిలే శాశ్వతమైన సాహచర్యం ఇది.

నిగ్రహం, నిబద్ధత - దాంపత్యంలో ప్రధాన సూత్రాలు. ఆరోగ్యవంతమైన ఒక వ్యవస్థను సంయమనంతో కాపాడుకోవలసిందే.

ధ్రువాసి ధ్రువోయం యజమానో స్మిన్నాయతనే!! (యజుర్వేదం)

'ఈ గృహంలో నువ్వు శాశ్వతం, యజమానియైన ఇతడు (భర్త) శాశ్వతం' ఈ వేదవాక్కు -మార్పుచెంద(కూడ)ని దంపతుల స్థిరత్వాన్ని చాటుతోంది. 'యజమాని' అంటే సత్కర్మను (యజ్ఞాన్ని) ఆచరించువాడు అని సరియైన నిర్వచనం.

భారతీయ దృక్పథంలో సతీపతుల బంధం ఇహలోక, పరలోకాలకు, జన్మజన్మలకు కొనసాగుతుంది. ఇంద్రాదులు, గంధర్వాదులు ఆ జాయాపతులకు బంధాన్ని ఏర్పరచారన్ వివాహ మంత్రాలు చెబుతున్నాయి.

దంపతుల స్థిరత్వం కుటుంబానికి పునాది. మన కుటుంబాలు, మన సమాజానికి ఆలంబనలు.

**"అస్యాః విముచం న వశ్మి న అవృతం'**

నేను (భర్త), ఈమె (భార్య) విడిపోవడాన్ని వియోగాన్ని కోరడం లేదు" అనే భావం ఋగ్వేదంలో కనిపిస్తోంది.

అభిప్రాయ భేదాలో, అభిరుచుల తేడాలో ఉండవచ్చు. ఆ మాటకొస్తే, ఒక వ్యక్తికి - తానే తనకు సరిపడని సందర్భాలు ఎన్నో ఎదురౌతాయి. అప్పుడు తనను తాను క్షమించుకుంటాడు. తనలో తాను సర్దుకుపోతాడు. అలాగే తన జీవిత భాగస్వామితో సర్దుకుపోగలగాలి.

**'అనన్యా హి మయా సీతా భాస్కరస్య ప్రభాయథా'** - అని శ్రీరాముడు సీత గురించి చెప్పినమాట 'సూర్యునికి వెలుగువలె సీత అనన్య (వేరుకాదు)'. ఇంతకంటే దంపతుల ప్రేమకు గొప్ప నిర్వచనం మరొకచోట కానరాదు.

సూర్యునీ అతని కాంతినీ ఎలా విడదీయలేమో అలాగే సీతారాముల్ని (భార్యాభర్తల్ని) వేరుచేయలేం.

పురాణేతిహాసాలలో అత్రిమహర్షి అనసూయలు, అరుంధతీ వసిష్ఠ మహర్షులు, లోపాముద్ర అగస్త్యులు వంటి ఆదర్శ ఋషి దంపతులు గోచరిస్తారు. అనసూయ ఘనతను అత్రి మహర్షి స్వయమ్గా ప్రశంసించాడు. భార్యను శ్లాఘించి, ఆమె ప్రాధాన్యాన్ని భర కీర్తించడం పురాణాల్లో అనేక చోట్ల కనిపిస్తుంది. పురుషాధిక్యం - అనేది ఆ మహాత్ముల్లో గోచరించలేదు.

అసలు దాంపత్యంలో పరస్పరాధిక్యాలు తగనివి. ఒక్కో సమయంలో ఒక్కో విషయంలో ఒక్కొక్క ఆధిక్యం తప్పదు - అవసరం కూడా.

అన్యోన్యత కలిగిన దంపతుల పెంపకంలో ఎదిగే బిడ్డలు కూడా ఆరోగ్యవంతమైన మనశ్శరీరాలతో ప్రయోజకులుగా ప్రగతిని సాధించగలుగుతారు.

విశ్వనాథ వారి 'వేయిపడగలు' లో భర్త భార్యతో అన్నమాట - చివరకు 'నేను మిగిలితిని - నీవు మిగిలితివి'.

ఇది ఆ నవలకే చివరిమాట. వేయిపడగల అనంతునిలా విస్తరించిన ధర్మంలో 998 పడగలు (అసంఖ్యాకధర్మాలు నశించినా - ఇంకా 'భార్యాభర్తలు' అనే రెండు పడగలు మిగిలాయి.

చాలు - ఆ రెండు పడగలు మిగిలినా - వాటి పైననే తక్కిన సనాతన ధర్మమంతా నిలబడగలదు.

# రెండు కేంద్రాల్లో ఎన్నికల ఓట్ల లెక్కింపు



**విజయనగరం:** జిల్లాలో జరిగే సాధారణ, అసెంబ్లీ ఎన్నికల కోసం రెండు కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి చెప్పారు. నగరంలోని జె.ఎన్.టి.యు - గురజాడ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లోనూ, జొన్నాడలోని లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్లలెక్కింపు చేపట్టాలని నిర్ణయించామని, ఈ మేరకు ఆయా కేంద్రాల్లో ఏర్పాట్ల కోసం పరిశీలన చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం.దీపిక, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, రెవిన్యూ, పోలీసు అధికారులతో కలసి మంగళవారం ఓట్లలెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పరిశీలించారు. యీ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశాల సందర్భంగా వారితో చర్చించిన మీదట సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అనంతరం ఇ.వి.ఎం.లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, ఓట్లలెక్కింపు జె.ఎన్.టి.యు, లెండి కళాశాలల్లో నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చామన్నారు.

ఈ సందర్భంగా జె.ఎన్.టి.యు. - గురజాడలో విజయనగరం, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గాలకు, లెండి కళాశాలలో రాజాం, చీపురుపల్లి, నెల్లిమర్ల, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఇ.వి.ఎం.ల స్ట్రాంగ్‌రూంలు, ఓట్లలెక్కింపు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. ఆయా క్యాంపస్‌లలో అవసరమైన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, సి.సి.కెమెరాల ఏర్పాటు, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్.పి. లు సూచనలు చేశారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ.లు ఎం.వి.సూర్యకళ, సాయిశ్రీ, బి.శాంతి, రిటర్నింగ్ అధికారులు నూకరాజు, జోసెఫ్, మురళీకృష్ణ, డి.ఎస్.పి. గోవిందరావు, విజయనగరం తహశీల్దార్ రత్నం, పోలీసు అధికారులు, పలు మండలాల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# ఐఎన్ఎస్ జలాశ్వలో ప్రారంభమైన ట్రయంఫ్-24







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత్, అమెరికాల మధ్య కుదిరిన భాగస్వామ్యానికి అనుగుణంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక త్రివిధ దళాల మానవతా సహాయం, విపత్తు సహాయ (హెచ్ఏడీఆర్) విన్యాసం రెండవ ఎడిషన్ నిటైగర్ ట్రయంఫ్-24 మంగళవారం ఉదయం నావెల్ డాక్ యార్డ్ లోని ఐఎన్ఎస్ జలాశ్వలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికా తరపున భారత్ లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి, తూర్పు నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ రెండు శక్తి వంతమైన దేశాల మధ్య ఉన్న స్నేహ సంభందాలను ఇటువంటి ద్వైపాక్షిక వ్యాయామాలు, మరింత బలోపేతం చేస్తాయని రోజరోజుకు భారత దేశం ఆర్థిక, రక్షణ రంగాల్లో ఉన్నత స్థాయి కి చేరుకుంటుందని అన్నారు. అనంతరం వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ మాట్లాడుతూ ఇటీవలే ముగిసిన మిలన్ కు కొనసాగింపుగా ఈ టైగర్ ట్రయంఫ్ ఉ 24 వ్యాయామం జరుగుతుందని తద్వారా సముద్ర భద్రత లో ఇరుదేశాలు మరింత పటిష్టం అయ్యేందుకు దోహదపడుతుందని అన్నారు. టైగర్ ట్రయంఫ్ ఉ 24 హార్బర్ ఫేజ్ ను విశాఖపట్నం కేంద్రం గా మర్చి 18-25 నిర్వహించనున్నారు. అనంతరం మర్చి 26-31 వరకు సి ఫేజ్ ను కాకినాడ తీరంలో నిర్వహించనున్నారు.

ఈ విన్యాసాల్లో ఇండియన్ నేవీ నౌకలు, ఇండియన్ నేవీ ఎయిర్ క్రాఫ్ట్, ఇండియన్ ఆర్మీ సిబ్బంది, వాహనాలు, ర్యాపిడ్ యాక్షన్ మెడికల్ టీమ్ (ఆర్ఏఎంటీ)తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్లు పాల్గొంటాయి. యుఎస్ మెరైన్ కార్ప్స్ , యుఎస్ ఆర్మీకి చెందిన ఎంబార్డ్ దళాలతో యుఎస్ నేవీ నౌకలు యుఎస్ కు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇరు దేశాల దళాల మధ్య వేగవంతమైన సమన్వయం కోసం హెచ్ఏడిఆర్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఇంటర్ ఆపరేబిలిటీని అభివృద్ధి చేయడం , స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపి) ను మెరుగుపరచడం ఈ విన్యాసం లక్ష్యం. ఇందులో శిక్షణ సందర్శనలు, సబ్జెక్ట్ మ్యాటర్ ఎక్స్ పర్ట్ ఎక్స్ ఛేంజ్ లు, స్పోర్ట్స్ ఈవెంట్ లు, సోషల్ ఇంటరాక్షన్ లలో ఇరు నావికాదళాలకు చెందిన సిబ్బంది పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో యుఏస్ నేవీ రియర్ అడ్మిరల్ జోక్విన్ జె మార్టినెజ్ డి పినిల్లోస్, రిజర్వ్ వైస్ కమాండర్ యుఎస్ సెవెన్త్ ఫ్లీట్ డ కెప్టెన్ మైఖేల్ సి బ్రాంట్, యూఎస్ఎస్ సోమర్సెట్ కమాండింగ్ ఆఫీసర్ లతో పాటు భారత నౌక దళానికి చెందిన ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఈస్టర్న్ ఫ్లీట్ రియర్ అడ్మిరల్ రాజేష్ ధన్కర్, ఐఎన్ఎస్ జలాశ్వ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ సందీప్ బిస్వాల్ , తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జ్వర నిర్ధారణ పరీక్షలు నివేదికలు స్పష్టంగా ఉండాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జ్వర నిర్ధారణ పరీక్షల నివేదికలు స్పష్టంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో జనరల్ ల్యాబ్,డెంగ్యూ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను (ఎస్ఎస్ హెచ్) మంగళవారం తన వైద్య బృందంతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వర లక్షణాలతో వచ్చిన వారికి వైద్యుల సూచనల మేరకు ల్యాబ్ లో చేపడుతున్న మలేరియా,డెంగ్యూ నిర్ధారణ పరీక్షల వివరాలు, నివేదికలను రికార్డుల్లో పరిశీలించారు.పాజిటివ్ గా నిర్ధారణ అయిన వివరాలు స్పష్టంగా నమోదు చేసి డిఎంఓ కార్యాలయానికి తెలియజేయాలన్నారు.అదే వివరాలు ఐహెచ్ఐపి పోర్టల్ లో ఆన్లైన్ నమోదు కచ్చితంగా ఉండాలని ల్యాబ్ సిబ్బందిని ఆదేశించారు. తద్వారా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ,నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. డెంగ్యూ నిర్ధారణ పరీక్షల పరికరాన్ని పరిశీలించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో రెండు డెంగ్యూ నిర్ధారణ పరీక్షల కేంద్రాలున్నాయని రెండోది పాలకొండ, ప్రాంతీయ ఆసుపత్రిలో ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది డెంగ్యూ ఎన్ఎస్-1 కిట్లు ఉపయోగించి ఆ జ్వర లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహిస్తారని, అందులో పాజిటివ్ గా వస్తే ఆ పరిధిలో



ఉండే సెంటినల్ సర్వలెన్స్ ఆసుపత్రి(ఎస్ఎస్ హెచ్)కి వారి నమూనాలు పంపిస్తానని, అక్కడ ఎలీసా, ఐజిఎం నిర్ధారణ పరీక్షలు చేపట్టి అందులో పాజిటివ్ గా వస్తే డెంగ్యూ గా నిర్ధారిస్తారని అన్నారు.అదేవిధంగా మలేరియా కు ఆర్డిటి,రక్త పూతల సేకరణ స్లైడ్ ల ద్వారా నిర్ధారిస్తారన్నారు.ల్యాబ్ లో సిబ్బందికి,ట్రైనీ సిబ్బందికి పలు వ్యాదులు,నిర్ధారణ పరీక్షలు గురించి వివరించారు.అనంతరం వార్డులో జ్వర లక్షణాలున్న వారిని సందర్శించి ఆరోగ్య పరిశీలన చేశారు.వారి నివాస పరిధికి చెందిన పిహెచ్సి సిబ్బంది ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే చేపట్టాలని తన వైద్య బృందాన్ని ఆదేశించారు. ఆయన వెంట పార్వతీపురం సబ్ యూనిట్ అధికారి సిహెచ్. ధనుంజయరావు, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రామకృష్ణ ఉన్నారు.

# ఎన్నికల నియమావళి టీమ్‌లు సమన్వయంతో పనిచేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ విభగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎం.సి.సి., ఫ్లైయింగ్ స్క్వాడ్ వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్, స్కాటిక్ సర్వేలెన్స్, మీడియా మోనటరింగ్ టీమ్ లు వారికి సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా గమనించడం, పరిశీలన, తనిఖీ చేయాలన్నారు. ప్రతీటీమ్ కు మిగిలిన టీమ్ లతో సంబంధం వుంటుందన్నారు. దానిని అనసరించి నియమావళి ప్రకారం తగిన చర్యలు చేపట్టవలసి వుంటుందన్నారు. నియమావళి ఉల్లంఘనలో భాగంగా పార్టీ లేదా అభ్యర్థిల ఖర్చు, ర్యాలీలు, సమావేశాలను, ప్రకటనలు, బ్యానర్ల అనుమతులు, వాటికయిన ఖర్చును లెక్కవేయడం నాయకుల ఉపన్యాసాలు మొదలైనవన్నీ ఫ్లైయింగ్ స్క్వాడ్ వీడియోలద్వారా వీవింగ్ టీమ్ గుర్తిస్తుందన్నారు. ఎమ్.సి.సి. టీమ్ మోడల్ కోడ్ ను గమస్తుందని చెప్పారు. వీటన్నింటినుండి వచ్చిన అంశాలు, అభ్యర్థులు సమర్పించిన డాక్యుమెంట్లను బేరీజు వేసి చూస్తుందన్నారు. ప్రతి జిల్లాకు వ్యయ పరిశీలకులను నియమిస్తారని, వారికి అభ్యర్థులు సమర్పించిన ఖర్చును వివరించవలసి వుంటుందన్నారు. అలాగే వివిధ పత్రికలలో వచ్చిన ప్రకటనలు, పెయిడ్ న్యూస్ ను గుర్తించాలన్నారు. పత్రికలు, టీవీలు, సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ద్వారా వివిధ సంఘటనలలోని నిజానిజాలను వివరించాలన్నారు. ప్రసంగాలు ఏవిధంగా వున్నాయి, ప్రాంతాన్ని, సామాజికవర్గం, మతాలకు సంబంధించి ఎవరైనా మాట్లాడారా, దూషణలు వున్నాయా అన్నది తేల్చాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఈ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోపరేటివ్ ఆడిట్ అధికారి గోవిందరాజులు, జిఎస్ డబ్ల్యుఎస్ అధికారి మంజులవాణి, డిఎల్ డివో నాగలక్ష్మి, సిపివో రామారావు, పౌర సరఫంల శాఖ డి.ఎం. జయంతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవే జనసేన సిద్ధాంతం

**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో అప్పారాయుడుపాలెం గ్రామంలో గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయినప్పటికి పట్టించుకునే నాధులు కరువవ్వడంతో గ్రామానికి చెందిన జనసేన పార్టీ నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు సుందరపు లోవరాజు తక్షణమే స్పందించి గ్రామ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా మంగళవారం నాడు తన సొంత నిధులతో జేసీబీ సహాయంతో ఎన్నాళ్ళనుండో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ సుమారు సంవత్సర కాలంగా గ్రామంలో చెత్త పేరుకుపోవడంతో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మాత్రమే చెత్తను తొలగించడానికి సిద్ధపడ్డానన్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ కూడా ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు లోవరాజును అభినందించారు.అలాగే కాలువల్లో పేరుకుపోయిన పూడికను కూడా త్వరలోనే చేపట్టాలని కోరారు.











VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676